Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 41 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 13 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




2లో..



2లో..

## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

విచారణచేపట్టిన సుప్రీంకోర్టు

వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం

ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం



2లో..

## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

ఉరుములు,మెరుపులతో వానలు పడతాయ్

ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు

ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ

భారీగా నీటి చేరికతో సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల

నీట మునిగిన వరంగల్ జంటనగరాలు

మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు

పొంగి ప్రవహిస్తున్న ఆకేరు వాగు




# పక్కాగా ఉచిత బస్సు ప్రయాణ పథకం

**ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు**

**స్త్రీశక్తి సన్నద్ధతపై చంద్రబాబు నాయుడు సమీక్ష**

అమరావతి:రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు- సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశిరచారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్దంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు- చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటు-లో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు.



2లో..

## రెండు జడ్పీటిసిల కోసం ఇంత దారుణమా

దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం

టిడిపి ఏజెంట్‌లా డిఐజి కోయ ప్రవీణ్

మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

స్థిరంగా వెండి ధరలు



2లో..

## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

న్యూఢిల్లీ: బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ పక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆధార్‌ను కంక్లూజివ్ ప్రూఫ్‌గా ఆమోదించలేమని ఎన్నికల కమిషన్ చెప్పడం సరైనదేనని జస్టిస్ సూర్య కాంత్ అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ పక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ పక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదన వినిపిస్తూ, 1950 తర్వాత పుట్టిన ప్రతివ్యక్తి భారతదేశ పౌరుడేనని, అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎక్సర్‌సైజ్‌లో విధానపరమైన తీవ్ర తప్పిదాలున్నాయని అన్నారు. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు-పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు-ప్రకటించడం వంటి తప్పదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ పక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్:తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది.

# రెండు జడ్పీటీసిల కోసం ఇంత దారుణమా

అమరావతి: పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఎప్పుడూ జరగనంత ఘోరంగా జరుగుతున్నాయని వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 2017లో నంద్యాల కంటే దారుణంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.. మంగవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి టీడీపీ కార్యకర్తలు క్యూ లైన్లో నిలబడి ఓట్లు వేస్తున్నారని.. దొంగ ఓట్లు- వేసిన వాళ్ళ పేర్లతో సహా మా నేతలు వివరాలు తెలిపారన్నారు.. పోలీస్ యంత్రాంగం వైసీపీ నేతలను బూతుల దగ్గరకు రాకుండా అడ్డుకున్నారు.. మా పార్టీ ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఇష్టానుసారం తిప్పారని మండిపడ్డారు.. ఇవాళ ఖాకీ దుస్తులు వేసుకున్న సంగతి మర్చిపోయి టీడీపీ ఏజెంట్ లా ఎన్నిక జరిపే కార్యక్రమం డీఐజీ కోయా ప్రవీణ్ చేపట్టారని ఆరోపించారు. ఇంత దారుణంగా ఆయన ప్రవర్తిస్తుంటే సమాజం చూస్తూ ఊరుకుంటుందా..? అని ప్రశ్నించారు. పోలీసులు దొంగ ఓట్లు వేసే వాళ్లను అడ్డుకోకుండా వీళ్ళే తీసుకువెళ్లి వేయిస్తున్నారు.. పులివెందుల వైసీపీ కార్యాలయంలో అవినాష్ రెడ్డి కూర్చుంటే స్వయంగా డీఐజీ వెళ్ళారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. మరో డీఎస్పీ నానా దుర్భాషాలు ఆడారని.. కార్యాలయం బయట ఉన్న జనాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.. మీరు ఖాకీలు వదిలి పచ్చ చొక్కాలు వేసుకుని తిరిగితే బాగుంటు-ంది.. నేను రాజకీయాల్లోకి వచ్చాక ఇలాంటి రాజకీయాలు చూడలేదని విమర్శించారు.. మీరు తీసుకువచ్చిన సంస్కృతి మిమ్మల్ని, మీ కొడుకును వెంటాడదా..? అని నిలదీశారు. చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు.. మీకు ఓటేసిన వాళ్లకు చంద్రబాబు ఎందుకు ఇంత



దుర్మార్గంగా వ్యవహరిస్తు న్నారన్న భావన కలగదా..? అన్నారు. పోలీసులే ఎన్నికలు చేసే దుష్ట సంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు వాళ్ళు విచ్చలవిడిగా పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు చేసుకునేందుకు అవినాష్ రెడ్డిని అడ్డుకుంటు-న్నారు.. చంద్రబాబు దగ్గర శెభాష్ అనిపించుకునే ప్రయత్నం చేస్తున్న డీఐజీ కోయా ప్రవీణ్.. దీనికి తప్పనీ సరిగా మూల్యం చెల్లించుకోకతప్పదు.. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే మా ఓటు మాకు ఇప్పించండి అని జనం ఎందుకు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు.. మహిళలు తమ ఓట్ల కోసం ధర్నాలు చేస్తున్నారు.. అక్కడేం జరుగుతుందో రాష్ట్రం మొత్తం చూస్తున్నారు.. జమ్మలమడుగు వైస్ చైర్మన్ వచ్చి దొంగ ఓట్లు- వేసి వెళ్ళారు.. వైసీపీ కార్యకర్తలు బయటకు రాకుండా చేసి పోలీసుల సమక్షంలోనే దొంగ ఓట్లు- వేసుకున్నారని మాజీ మంత్రి అంబటి వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి



హైదరాబాద్: రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళు తున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు- చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు.

అటవీ శాఖలో ప్రమోషన్లు... ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే పక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

హైదరాబాద్: తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు

నల్గొండ: మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇవ్వడం ఎందుకు కుదరటం లేదు.. ఆ సమీకరణలు రాకుండా ఎవరడ్డుకుంటున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే సమయంలో మంత్రి పదవి ఇస్తాననే తీసుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములం కాంగ్రెస్‌లోనే ఉన్నామని తెలియదా అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో మంత్రి పదవి ఇస్తానని రెండోసారి హామీ ఇచ్చారని.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో తాము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని గుర్తులేదా అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా కొంతమంది నేతల పరిస్థితి ఉందని విమర్శించారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా అని నిలదీశారు. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి పదవి ఇవ్వడానికి ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చారు.. ఇచ్చినప్పుడు ఇవ్వండి. ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి హామీ ఇచ్చినప్పుడు తెలియదా? అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే ఓపిక పడుతున్నా? అని అన్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

### స్థిరంగా వెండి ధరలు

న్యూఢిల్లీ:దేశంలో పసిడి మంగళవారం ఉదయం నాటికి స్వల్పంగా తగ్గాయి. పెరిగినప్పుడు వేలల్లో పెంచుతున్న వారు తగ్గించేప్పుడు వందల్లో మమ అనిపిస్తున్నారు.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 760 తగ్గి రూ. 1,02,420కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,890 వద్ద నిలిచింది. వెండి ధరలు మాత్రం స్థిరంగా ఉండి, ఢిల్లీలో కిలోగ్రాము వెండి రూ.1,16,900 స్థాయిలో ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల్లో మార్పులు ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి
(1 కిలో) రూ. 1,26,900గా నమోదైంది. విజయవాడలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ. 1,26,900గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,26,900గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,16,900గా నమోదైంది. ఈ ధరలు ఢిల్లీతో పోలిస్తే కొన్ని నగరాల్లో స్వల్ప వ్యత్యాసాలను చూపిస్తున్నాయి.

వెండి ధరలు హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో ఢిల్లీ కంటే ఎక్కువగా ఉన్నాయి. బంగారం ధరలు ఇటీవల ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయిలకు చేరినప్పటికీ, మంగళవారం స్వల్పంగా తగ్గుదల నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్ బలపడటం, పెట్టుబడిదారులలో కొంతమంది లాభాలను బుక్ చేసుకోవడం కారనంగా చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు స్పాట్ గోల్డ్ రేట్లపై ఆధారపడి ఉంటాయి.

డాలర్ బలపడటం వల్ల బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై అంచనాలు కూడా ఈ తగ్గుదలకు దోహదపడ్డాయి. భారతదేశంలో శ్రావణమాసం, పండుగ సీజన్ సమీపిస్తున్నప్పటికీ, కొంతమంది కొనుగోలుదారులు ధరలు మరింత తగ్గే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. దీని వల్ల డిమాండ్ తాత్కాలికంగా తగ్గింది. వెండి ధరలు స్థిరంగా ఉండటం దీని పారిశ్రామిక వినియోగం, స్థిరమైన డిమాండ్‌ను సూచిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం బంగారం ధరలు ఈ ఏడాది చివరిలో మరింత పెరిగే అవకాశం ఉంది.

## పులివెందులలో ప్రశాంతంగా ఉప ఎన్నిక

విజయవాడ: పులివెందులలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని పులివెందల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలపై మంత్రి డోల వీరాంజనేయ స్వామి అన్నారు.లా అండ్ ఆర్డర్ కాపాడుతూ.. ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత కల్పిస్తున్నారని వెల్లడించారు. మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రీజనల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి డోల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. వైసీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు దాదాపుగా రూ.100 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారని మంత్రి ఆరోపించారు. 154 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మంత్రి డోల వీరాంజనేయ స్వామి విమర్శించారు. ఈరోజు పులివెందులలో కూడా వైసీపీ ఓటమి ఖాయమని.. వారు జీర్ణించుకోలేకపోతున్నారని ఆక్షేపించారు. ఓటమిని జీర్ణించుకోలేక రెక్కింగ్ చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే 35శాతం ఓటింగ్ జరిగిందని చెప్పుకొచ్చారు. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేశారని అంటున్నారని.. మరి టీడీపీ ఎమ్మెల్సీని కూడా అరెస్ట్ చేశారు కదా అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని ఉద్ఘాటించారు. వైసీపీ లాగా తాము ధర్నాలు గొడవలు చేయడం లేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతానికి పులివెందులలో ఉప ఎన్నిక ప్రశాంతంగా నడుస్తోందని... ఈ ఎన్నికలో కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. చట్టాన్ని గౌరవించాలని... ఏకపక్షంగా రాజకీయం చేయటాన్ని ఎవరూ ఉపేక్షించరని హెచ్చరించారు మంత్రి డోల వీరాంజనేయ స్వామి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో వినూత్నమార్పులు తెస్తున్నామని నొక్కిచెప్పారు. పిల్లలకు వసతి, చదువు పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన బియ్యం ఇచ్చే సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ మరువలేనిదని ఉద్ఘాటించారు. రూ. 143 కోట్లతో హాస్టళ్లను రిపేర్లు చేయిస్తున్నామని.. హాస్టళ్లకు రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించామని గుర్తుచేశారు.

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం




హైదరాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు-సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు.

ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు.

# ఎ పి.పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, ఎమ్మిగనూరు డిపో

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు ఆగస్టు 12 మంగళవారం లు లు కంపెనీ కి ఇచ్చిన 4.15ఎకరాలు ప్రభుత్వం లీజుకివ్వడం ఆపాలి...ధర్నా కార్యక్రమము

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక ఎమ్మిగనూరు డిపోలో తేది 12.08.2025 మరియు 13.08.2025 న మంగళ మరియు బుధ వారము రెండు రోజులు జ ధర్నా కార్యక్రమములను లో బాగంగా మంగళ వారం 11 గంటల సమయంలో ఎన్ ఎం యు ఎ సహాయ కార్యదర్శి కె. మదర్ సాహెబ్ ఆధ్వర్యంలో జరిగింది.

తేది 03.08.2025 న విజయవాడ నందు జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశము నందు తీర్మానించిన మేరకు ఏపి పీ టి డి లో ఉద్యోగుల సమస్యల పరిష్కారము కొరకు తేది

12 .8.2025 మరియు తేది 13. 8 .2025 మంగళ మరియు బుధవారము రెండు రోజులు రాష్ట్రవ్యాప్తంగా గల అన్ని డిపో పరిధి లలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమములు నిర్వహించుటకు నిర్ణయించడమైనది. ఈ కార్యక్రమంలో కె. ఎం.సాహెబ్ మాట్లాడుతూ

డిమాండ్స్ :-

1) ఎ.పి.యస్.ఆర్టీసీ చెందిన సుమారు 400 కోట్ల విలువ చేసే 4.15 ఎకరాల విస్తీర్ణములో గల గవర్నర్ పేట 2 డిపో ను లులూ మార్టు అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించడాన్ని ఉద్యోగులందరూ వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏకపక్షంగా జీవో ను జారీ చేయడం జరిగినది. దీనిని వెంటనే రద్దు చేయాలి

2) ఎ.పి .పి. టి.డి. నందు గత నాలుగు సంవత్సరములుగా సిబ్బందికి ఎటువంటి ప్రమోషన్లు ఇవ్వక పోవడం వలన అనేక మంది తమకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను కోల్పోవడం జరిగినది .కనుక వెంటనే సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలి

3) సంస్థ నందు ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ వెహికల్స్ ప్రైవేటు వ్యక్తుల ద్వారా కాకుండా ప్రభుత్వమే కొనుగోళు చేసి సంస్థను బలోపేతం చేయుటకు చర్యలు చేపట్టాలి 4) ఉద్యోగులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన నాలుగు డి.ఏ లు అమలు చేయాలని, వేతన సవరణ పరిమితి గడువు ముగిసిపోయి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు చేయక పోవడం, ఐ .ఆర్ ను ప్రకటించకపోవడం, ఈ .హెచ్ .ఎస్ . హాస్పిటల్స్ ద్వారా సకాలంలో సరైన వైద్యం అందక ఉద్యోగులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు మరియు రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన గ్రాట్యూటీ , టెర్మినల్ ఎన్కాష్మెంట్ మొదలగు ప్రభుత్వపరంగా రావలసిన బకాయిలను చెల్లించకపోవడం పై ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతున్నది .కనుక పై సమస్యలను వెంటనే పరిష్కరించాలి

5) సంస్థ పరంగా ఆర్థికేతర అంశాల పై గత ఆరు నెలలుగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన మెమోరాండం లోని ఉద్యోగుల సమస్య లను చర్చించి పరిష్కారానికి కృషి చేయాలి

6) సంస్థ నందు అన్ని కేటగిరీ లలో ఉన్న 15 వేల ఖాళీలను భర్తీ చేయుటకు తక్షణమే చర్యలు చేపట్టాలి ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సాధిక్, తో పాటు సురేష్ బాబు శ్రీనివాసులు, మాధవ్, కె. సి. భాష, ఏసేపు ఉరుకుందు ఎంవి మహేష్, బషీర్, డీ. ఎస్. ఎస్. వలి నరసింహులు, కె. ఎం. బాషా, ఓంకార్, బాలరాజు, కె. వి.భాస్కర్ (గ్యారేజ్ కార్యదర్శి), తిమ్మప్ప, లలిత ఖాసీం, ఎల్. బి.నవాజ్, వెల్ఫేర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రతినిధులకు తమ పత్రికలో ప్రచురించ ప్రార్థన.

ఇట్లు డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ వై ఎన్ జి డిపో

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**

బేతంచర్ల పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయం ఆవరణంలో 90వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు రవీంద్ర నాయక్,హాజరై జెండా ఆవిష్కరించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భార్గవ్,మాట్లాడుతూ విద్యార్థి సంఘం ఆనాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారంపై పోరాటం చేస్తుందన్నారు.జాతీయ నూతన విద్య విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విలీనని తక్షణమే ఆపాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు తిరుమలేష్,విజయ్, సిపిఐ నాయకులు దస్తగిరి,బాలు,ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రదీప్,ఎల్ల కృష్ణ,కాజా,గణేష్, మధు,శ్రీకర్,దిలీప్,భాస్కర్,మనోజ్,మహబూబ్,సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి అడుగుల జాతీయ జండా తో భారీ ప్రదర్శన ర్యాలీ.

## తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 12**




తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ ఆ దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ఆమంగళవారం ఉదయం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, టూరిజం, ఎస్.వి యునివర్సిటీ సంయుక్తంగా మహతి ఆడిటోరియం నుండి ఎస్.వి యూనివర్సిటీ స్టేడియం వరకు వెయ్యి అడుగుల భారీ జాతీయ జెండాతో విద్యార్థిని విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ వెయ్యి అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, కమిషనర్ ఎన్.మౌర్య జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం వారి ఆలోచన మేరకు ప్రతి ఊరిలో, ప్రతి జిల్లాలో, రాష్ట్ర, దేశ స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రెండు వారాల పాటు నిర్వహించుకోవాలని తెలిపారని అన్నారు. ఈ వేడుకల్లో కేవలం జెండా పట్టుకుని తిరగడమే కాకుండా దేశభక్తిని చాటాలని అన్నారు. మన పరిసరాలను, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని, యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వే ఫౌండేషన్ సంస్థ అందించిన వెయ్యి అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని, 2050 నాటికి మొదటి స్థానానికి చేరుకోవడానికి యువత కృషి చేయాలని అన్నారు. దేశం యొక్క పురోగతి గురించి అపోహలు తొలగించి, దేశాన్ని మొదటి స్థానంలో ఉంచడానికి తోడ్పాటును అందించాలని అన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ గతంలో కేవలం ఆఫీసులు, సంస్థల్లో మాత్రమే జెండా ఎగురవేసే వారని అన్నారు. ఇప్పుడు ప్రతి ఇంట్లో జెండా ఎగురవేసేలా ప్రోత్సహించడానికి రెండు వారాల కార్యక్రమం రూపకల్పన చేసి ప్రారంభించామని అన్నారు. సెల్ఫీ పాయింట్ వద్ద మీరు సెల్ఫీ దిగి అప్లోడ్ చేస్తే సర్టిఫికెట్ ఇస్తారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తిని ఒక రోజుకే పరిమితం చేయకుండా, ప్రతిరోజూ మన పనుల్లో ఆ స్ఫూర్తి కనిపించేలా ఉండాలని అన్నారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. కాబట్టి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నగర పరిశుభ్రతకు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, ఎస్వీయూ వైస్ ఛాన్సలర్ అప్పారావు, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, రేవతి, కాంచన, కుమారి, అన్నా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దాడిలో గాయపడిన పవన్ ని అన్ని విధాల ఆదుకుంటాం : ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 12**



దాడిలో గాయపడిన పవన్ ని పరామర్శించి అతనిని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె . ఎస్. జవహర్ మీడియా సమావేశంలో తెలియజేసారు.మంగళవారం స్థానిక రుయా ఆసుపత్రి నందు దాడిలో గాయపడిన పవన్ ని పరామర్శించి అనంతరం పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ .. ఈ నాటి రాకెట్ యుగంలో ఇలాంటి అవాంచనీయ సంగటనలు జరగటం చాలా దురదృష్ట కరం అని అన్నారు. బలహీనులపై దాడులు చేయడం దారుణమని, ఇప్పుడే బాధితుడైన పవన్ తో మాట్లాడానని సుమారు 25 మంది చుట్టుముట్టి దాడి చేశారని అందులో 16 మందిని పేర్లతో సహా గుర్తించానని తెలిపాడని అన్నారు. అందులో గుర్తించిన వారందరి పైన కేసులు నమోదు చేశారని తెలిపారు. అతనికి ప్రభుత్వం అట్రాసిటీ తరపున రావాల్సిన రాయితీలు అన్ని అందేలా చూస్తామన్నారు. దాడి చేసిన వారు ఎంతటి వారైనా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక దళితులకు అండంగా ఉండాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నన్ను నియమించారని ఆ పదవికి న్యాయం చేసే విధంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. రాజకీయాలకతీతంగా ఏ దళితుల మీద దాడి జరిగిన సరే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఎటువంటి కుల మతాలు అడ్డు రాలేదని అలాంటి మహోన్నతమైన ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయ0టే చాలా దురదృష్టకరమని తెలిపారు. ఈ విషయమై ఎస్పీతో మాట్లాడి డాడీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అట్రాసిటీ కేసు అంటే దాడి చేసిన వారు, చూసినవారు కూడా శిక్షార్హులని అన్నారు. అలాగే ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న పవన్ కి అవసరమైన వైద్య సదుపాయాలను కల్పించాలని వైద్య అధికారులకు సూచించామన్నారు.. ఈ అట్రాసిటీ కేసు కొరకు అవసరమైతే ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి త్వరితగతిన నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతం మాత్రమే కాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా దళితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, యాదవ కార్పోరేష చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్ అండ్ బ్యుటిఫికేషణ్ చైర్మన్ సుగుణమ్మ, మాజీ ఎం.ఎల్.ఎ లు పరసారత్నం, సూరజ్, శ్రీధర్ వర్మ, దళిత సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్



## ఘనంగా జరిగిన ఏఐఎస్ఎఫ్ 90వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ మాజీ సహాయ కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

లిఎమ్మిగనూరు ఆగస్టు 12 మంగళవారం పట్టణం లోని ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ బాలుర కళాశాల విద్యార్థులతో కళాశాల నుండి సోమప్ప సర్కిల్ మీదుగా పెద్ద ఎత్తున ఊరేగించి అనంతరం బాలుర కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్ 90వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏఐఎస్ఎఫ్ జెండాను ఏఐఎస్ఎఫ్ మాజీ సహాయ కార్యదర్శి శ్రీనివాస నాయుడు ఎగురవేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.

లిఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ సహాయ కార్యదర్శి శ్రీనివాస నాయుడు , ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర , సమీవుల్లా వారు మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారధి, సూర్యుడు హస్తమించని బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ అని తెలిపారు.

లి"స్వాతంత్రం మా జన్మహక్కు"అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్ ,స్కూల్స్ , కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం ,అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ ,అఘాయిత్యాలకు వ్యతిరేకంగా అమ్మాయిలకు అండగా పోరాట మార్గాన్ని ఎంచుకుందని విద్యార్థులకు తెలిపారు. సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 89 సంవత్సరాలు పూర్తిచేసుకుని 90వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో విద్యను వ్యాపారం గా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ దేశానికి నిజమైన వారసులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన ఏఐఎస్ఎఫ్ సంఘ నాయకులేనని తెలిపారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేట్ ఈకరణ కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తూ దేశానికి పూర్తయిన పూలే,భగత్ సింగ్,అంబేద్కర్, పెరియర్,నారాయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను మరియు డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సవర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారని అటువంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఈ విద్య వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు విష్ణు, అబ్దుల్ ఖాదర్, దస్తగిరి, సమీర్,వలి, శంకర్,బాబు, రవి, వీరేష్, సంతోష్, విష్ణు, సూరి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.1.10 కోట్లు విరాళం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 12.**

హైదరాబాద్ కు చెందిన కాప్టన్ సర్వీసెస్ సంస్థ అధినేత శ్రీ కొడాలి శ్రీకాంత్ మంగళవారం ఉదయం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

# ఖరీఫ్ సీజన్లో పంటలు వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి





**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఆగస్టు 12 మంగళవారం మండలంలోని కోటేకల్ మరియు దేవిబెట్ట రైతు సేవ కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం అయినది, ఇందులో భాగంగా ఖరీఫ్ సీజన్లో పంటలు వేసిన ప్రతి రైతు కూడా పంట నమోదు చేసుకోవాలి పంట నమోదు చేయించకపోతే ప్రభుత్వ పథకాలైనా ఇన్సూరెన్స్, పంట నష్టము విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మరియు వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవన్నీ కూడా రైతులకు అందవు కావున ప్రతి రైతుకు కూడా పంట నమోదు చేసుకోవాలని కోరడమైనదిఇందు వెంట ఏఈఓ నరసింహుడు, వినోద్ మరియు విఏఏ శ్రీనిధి, విహెచ్ఎ ఈరేష్ మరియు రైతులు పాల్గొన్నారు. మదిరేపల్లి శివశంకర్.మండల వ్యవసాయ అధికారి.ఎమ్మిగనూరు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 12**



దళితుల ఐక్యత కోసం ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేస్తామని సి.బెళగల్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు ప్రేమర నాగరాజు అన్నారు.సి.బెళగల్ మండలంలోని బురాన్ దొడ్డి, సి బెళగల్ గ్రామాలలో మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. ముందుగా గ్రామాలకు చేరుకున్న ఎంఆర్పిఎస్ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా మాదిగ, మాదిగ ఉప కులాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణ సాధించినందుకై మాదిగ, మాదిగ ఉపకులాలను సంఘటితం చేస్తూ ఎస్సి,ఎస్టి, బిసి మైనారిటీలను మరియు అగ్రవర్ణ నిరుపేదలకు సైతం వికలాంగులకు, వితంతువులకు ఆరోగ్యశ్రీ సబ్బండ వర్ణ కులాలకు సేవ చేస్తూ ఎక్కడ అన్యాయం జరిగిన, న్యాయం పక్షాన నిలబడిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగాని నాయకులు కొనియాడారు. ఆయన చేసిన మేలులు మరపురానివని ఎమ్మార్పీఎస్ నాయకులు సుభాష్ చంద్ర అన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు 9% రిజర్వేషన్ ఉపయోగించుకుని దళితులు విద్య, ఉద్యోగ రంగాల్లో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు అంధ్రయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపోగు భాస్కర్, సి.బెళగల్ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ప్రేమర నాగరాజ్, గూడూర్ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మణిరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, సాల్మన్ రాజ్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల నష్టం జరిగే ఆటో కార్మికులకు నెలకు 12 వేల రూపాయలు ఉపాధి కొరకు ప్రభుత్వం ఆదుకోవాలి ఏపీ ఆటో ట్రాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కే ప్రభాకర్ సిఐటియు కార్యాలయంలో సిఐటియు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు ఆగస్టు 12 మంగళవారం మండల కార్యదర్శి బి రాముల అధ్యక్షతన ఆటో కార్మికుల కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఏపీ ఆటో ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ఆగస్టు 15 నుండి అమలు చేసే సందర్భంలో కేవలం ఆటో నడుపుతూ జీవనం సాగించే ఆటో కార్మికులు ఉచిత బస్సు పథకం వల్ల దాదాపు 80% ఆటో కార్మికులు పై జీవనోపాధికి నష్టపోతారని యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తపరిచారు కావున కూటమి ప్రభుత్వం గౌరవనీయులు సీఎం ఆటో కార్మికులకు ఉచిత బస్సు పై ఇచ్చిన హామీల మేరకు సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆటో కార్మికులకు ఉపాధికై నెలకు ఎంత మొత్తము అమ్ములు చేస్తారో ప్రకటన చేయలేదని తెలిపారు నిరుద్యోగులు చదువుకున్నవారు ఉద్యోగాలు రాక అప్పులు తెచ్చి ఫైనాన్స్లో తెచ్చి ఆటోల జీవనం చేస్తూ జీవన పోరాటం చేస్తున్నారని తెలిపారు కావున కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులపై మానవత దృక్పదముతో ప్రతి ఆటో కార్మికునికి నెలకు 12 వేల రూపాయలు ఉపాధి కల్పనకై ప్రభుత్వము ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ నాయకులు సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు కే షబ్బీర్ ఏం గిరిబాబు బి సోమేశ్వర నాయుడు శివ అశోక్ నాయుడు నరసింహులు భాష శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్ ను విచారణ జరిపి సస్పెండ్ చేయాలి..!

**డిప్యూటీ డిఇఓ కి ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు RUSF RPSF RAVF..!**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. గోనెగండ్ల మంగళవారం మండలం లో ఉన్నటువంటి ఏపీ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ సీట్ల సర్దుబాటు విషయంలో అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేయాలని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ ఆర్ ఏ వి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాజా డిప్యూటీ డీఈవో కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది డిప్యూటీ డీఈఓ సానుకూలంగా స్పందించి విచారణ జరిపించి విద్యార్థులకు తగిన న్యాయం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ గోనెగండ్ల మండలం ఏపీ మోడల్ స్కూల్ లో సీట్ల విషయంలో ప్రిన్సిపల్ అవకతవకలు చేయడం జరిగింది మెరిట్ ఉన్న విద్యార్థులకు కాకుండా మెరిట్ లేనటువంటి విద్యార్థులకు సీట్లు ఎలా ఇస్తారని మెరిట్ ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఈ పిల్లలకు సీటు వచ్చింది అని వారు చెప్పడం జరిగింది టిసి తీసుకుని రమ్మని చెప్పగా ఆ తల్లిదండ్రులు కొన్ని రోజుల తర్వాత వేరే పాఠశాలలో చదువుతున్నటువంటి ఆ విద్యార్థుల టీసీ తీసుకొని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేడం దగ్గరికి రాగా ఆమె సీట్లు అయిపోయినాయి అని మీ సీట్లు వేరే విద్యార్థులకు ఇచ్చేసామని వారు అనడం దారుణమని మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి నేను చేసిందే న్యాయం చేసిందే చట్టం అని ఆమె తాను ఇష్టానుసారంగా చెప్పుకొని రావడం జరిగిందని హాస్టల్ విషయాల్లో అయితే తమకు అనుకూలమైనటువంటి విద్యార్థులకు ఇస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను గంగలో కలపడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున మీరు ఆమెపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని వారు హెచ్చరించారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి- సిఐటియు

**ప్రతి ఆటో కార్మికుడికి ప్రభుత్వ వాహన మిత్ర పథకం కింద ఏడాదికి రూ 25 వేల ఇచ్చి ఆదుకోవాలి**

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**




బేతంచర్ల పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు మద్దిలేటి,ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వై ఎల్లయ్య,సంజీవ నాయుడు, రామాంజనేయులు, మద్దిలేటి,లు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుతో ఆటో ఇబ్బందులకు గురవుతారని అందువల్ల ఆటో డ్రైవర్లకు ప్రత్యానయంగా ఉపాధి కల్పించాలని వారు కోరారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ మారుతికి అందజేశారు. అనంతరం యువత ఉద్యోగాలు లేక ఆటోలు ఫైనాన్సులలో తీసుకొని ఆటోలు నడుపుకుంటూ ఫైనాన్సులు కట్టుకుంటూ కుటుంబం పోషించుకుంటూ జీవనం గడుపుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు పెట్టడంతో ఆటో కార్మికులకు ఇబ్బందులు గురవుతున్నామని అన్నారు.వాహన మిత్ర పథకం క్రింద రూ 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటరమణ,ఆటో వర్కర్స్ కార్మికులు తిరుమలేష్,మద్దయ్య ,వెంకటేశ్వర్లు,విశ్వనాథ్, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈ- పంట నమోదు వేసుకోవాలి: ఎ.ఓ మల్లేష్ కుమార్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ఆగస్టు 12**




ప్రతి రైతు ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి పంటలకు ఖచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సి.బెళగల్ రైతు సేవా కేంద్రం 2 నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ కంది పంట సాగులో ప్రస్తుతం నివారణ చర్యలు మరియు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో కంది పంటలను పరిశీలించారు. మారుక మచ్చల పురుగు, గూడు పురుగు నివారణకు ఒక లీటర్ నీటికి 0.2ఎంఎల్ క్లోరో ఫైరిపాస్ లేదా మోనో క్రోటోపాస్ ను పిచికారి చేసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ నుంచి వచ్చే సంక్షేమ పథకాలు రైతులకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు, ఆసిఫ్, వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వ్ పైన రైతులకు అవగాహన




**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**

బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సచివాలయంలో రిసర్వ్ డిటి జి.మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డి టీ మహేశ్వర రెడ్డి,మాట్లాడుతూ... భూ రికార్డుల సచ్చికరణ ( ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ ) లో భాగంగా రైతు పేర్లు తప్పుగా ఉంటే సవరించుకోవడం,భర్త చనిపోతే భార్యకు భూ హక్కులు ఎక్కించడం , అమ్మిన వ్యక్తి కొనుగోలుదారుకు ఆన్లైన్ చేయడానికి ఆన్లైన్లో డబల్ ఖాతాలు ఉంటే కరెక్షన్ చేసుకోవడానికి పలు ఆప్షన్లు ఉన్నాయని వాటిని గ్రామంలోని రైతులందరూ ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి కన్వీనర్ ఉన్నం.ఎల్ల నాగయ్య,సర్పంచ్ రాజు,ఎంపిటిసి వెంకట లక్ష్మమ్మ,పంచాయతీ సెక్రెటరీ లు బాలకృష్ణ,శివ నాగయ్య,విఆర్ఓ మధు,విలేజ్ సర్వేయర్ లు సోఫియా బేగం,వేణు గ్రామ రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి.

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**



ఆగస్టు 12గత ఎనిమిది నెలలుగా జీతాలు లేక స్వచ్ఛభారత్ కార్మికులు కుటుంబాలను పోషించుకోవడానికి కష్టంగా ఉందని ,వెంటనే పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలని ,మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు కు సి.బెళగల్ మండలంలోని స్వచ్ఛభారత్ కార్మికులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులు తమ ప్రాణాలకు తెగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి పనులు చేస్తున్నారని,మండలంలోని కొంతమంది సర్పంచులు స్వచ్ఛభారత్ కార్మికులను పనులు చేయవద్దని చెప్పడం సరైనది కాదని, వెంటనే తమకు పెండింగ్లో ఉన్న ఎనిమిది నెలల జీతాలను ఇవ్వాలని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్మికులకు జీవో ప్రకారం పదివేల రూపాయలను జీతం గా ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, స్వచ్ఛభారత్ కార్మికుల జీవితాలను పంచాయతీలకు ముడి పెట్టకుండా నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అకౌంట్లో జమ చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు లక్ష్మన్న, వెంకటన్న, ప్రసంగి, సుంకన్న, బుడ్డన్న ఇతరులు పాల్గొన్నారు.

## పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొననటి ఆపరేషన్ సింధూర్తో బుద్ధి రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా ద్గగరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్ను వ్యతిరేకించే క్రమంలో పాక్ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్థ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ – ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి

# తెల్లబట్టలపై మరకలు పోతాయ్..







తెల్ల బట్టలు వేసుకోవడానికి ఎంత బావుంటాయో.. వాటిని మెంటెయిన్ చేయడం కూడా అంతే కష్టం. ముఖ్యంగా కాలర్, అండర్ ఆర్మ్స్ మీద మరకలు అలానే ఉండిపోతాయి. ఏం చేస్తే ఈ మరకలు పోతాయో అస్సలు తెలియవు. అందుకే ఇప్పుడు చెప్పే ఈ టిప్స్‌తో సమస్యని దూరం చేసుకోండి. వైట్ క్లాత్స్‌పై ఏ చిన్న మరక పడినా అది వదలడం చాలా కష్టం. అందుకే వాటిని సెపరేట్‌గా ఉతకండి. ఇతర బట్టలతో కలిపి ఉతకొద్దు. ఎందుకంటే, వాటి రంగులు తెల్ల బట్టలకి అంటుకుని మొండి మరకల్లా మారతాయి. వీటిని కెమికల్స్‌తో నిండిన సబ్బు, డిటర్జెంట్ లిక్విడ్స్‌తో రుద్దితే ఉన్న తెల్లదనం తగ్గిపోతుంది. తెల్లని బట్టల్ని ఎక్కువసేపు ఎండలో ఆరబెట్టొద్దు. కొద్దిసేపు ఆరబెడితే చాలు. ఎక్కువగా వేడి ఉన్న ప్రాంతంలో ఆరేస్తే కలర్ చేంజ్ అవుతాయి. కాబట్టి, అలా చేయకండి.
చాలా మంది బట్టలకి బ్లీచ్ వాడుతుంటారు. వీటిని వాడాలనుకుంటే కాటన్ వాటికి వాడండి. అన్ని బట్టలకు వద్దు. వీటిని వాడడం వల్ల బట్టలు పాడయ్యే అవకాశం ఉంది. చాలా మంది బట్టలు తెల్లగా మారాలని ఎక్కువగా సబ్బు వాడతారు. దీని వల్ల తెల్ల బట్టలపై మురికి పోతుంది. కానీ, తెలుపుదనం తగ్గుతుంది. కాబట్టి, కొద్దిగా మాత్రమే సబ్బుని వాడండి. నీలిరంగు.. ఆప్టికల్ బ్రైటెనర్స్‌ని పిలిచే నీలిరంగుని వాడతారు. వీటిని వాడితే బట్టలు తెల్లగా మారతాయి. ఈ బ్లూయింగ్ ఏజెంట్‌ని వాషింగ్ మెషిన్‌లో డిటర్జెంట్ డిస్పెన్సర్‌కి జోడించవచ్చు. నిమ్మరసం.. నిమ్మరసం కూడా తెల్ల బట్టలపై మరకల్ని ఈజీగా దూరం చేస్తుంది. ఇందులోని బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్లని బట్టలపై మురికిని దూరం చేస్తుంది. ఇందుకోసం ముందు రోజు నిమ్మకాయ రసాన్ని మరకలపై రాసి వేడి నీటిలో నానబెట్టండి. హైడ్రోజన్ పెరాక్సైడ్.. అదే విధంగా, డిటర్జెంట్‌కి హైడ్రోజన్ పెరాక్సైడ్‌ని కలపండి. తెల్లని బట్టల కాలర్లు, అండర్ ఆర్మ్స్ ప్రాంతాల్లోని మురికిని దూరం చేసేందుకు వాడొచ్చు. ఇలా చేయడం వల్ల చాలా వరకూ మరకలు దూరమవుతాయి.

# ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే....






సమ్మర్‌లో కూరగాయలు, పండ్లు త్వరగా వాడిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే వీటిని ఎలా స్టోర్ చేసుకోవాలో తెలుసుకోండి. సాధారణంగా చాలా మంది ఫ్రిజ్‌లో పండ్లు, కూరగాయలు పెడుతుంటారు. ఎందుకంటే ఫ్రిజ్‌లో వీటిని పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కానీ, కొన్నిసార్లు పండ్లు, కూరగాయల్ని ఫ్రిజ్‌లో పెట్టినా పాడవుతుంటాయి. దీనికి కారణాలు ఏంటి. ఎందుకిలా త్వరగా పాడవుతాయి. మరి వీటిని ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకోండి.
అన్నింటిని ఒకేదగ్గర వద్దు.. కూరగాయలు, పండ్లలో చాలా ఎంజైమ్స్ ఉంటాయి. వీటిని అన్నింటిని ఒకేదగ్గర పెడుతుంటారు చాలా మంది. దీంతో కొన్ని కూరగా యలు, పండ్లు ఇథలీన్‌ని ఉత్పత్తి చేస్తాయి. దాంతో అవి త్వరగా కుళ్ళిపోతాయి. అటువంటి కూరగాయలు, పండ్లని ఎలా స్టోర్ చేయాలో తెలుసుకోండి. క్యాబేజీ.. క్యాబేజీ కూడా తాజాగా ఉండాలంటే స్వచ్ఛమైన గాలి అవసరం. అందుకే, యాపిల్స్, పుచ్చకాయలు, కివీస్ వంటి పండ్లతో వీటిని కలిపి పెట్టొద్దు. ఇవన్నీ కూడా ఇథలీన్‌ని రిలీజ్ చేసే పండ్లు. కాబట్టి, వీటికి దూరంగా ఉంచి స్టోర్ చేయడం అవసరం.
సోరకాయతో వద్దు.. సోరకాయ, పొట్లకాయ వంటి కూరగాయల్ని యాపిల్, ద్రాక్ష, అంజీర్ వంటి పండ్లతో కలిపి ఒకే దగ్గర స్టోర్ చేయొద్దు. ఎందుకంటే ఇవి కూడా ఇథలీన్‌ని రిలీజ్ చేస్తాయి. దీంతో త్వరగా పాడవుతాయి.బ్రకోలీతో ఫ్రూట్స్ వద్దు.. బ్రకోలీతో ఫ్రూట్స్ వద్దు.. బ్రకోలీకి ఇథలీన్ పడదు. కాబట్టి.. మీరు దీనిని ఆపిల్, అత్తి, ద్రాక్ష పండ్ల వంటి ఇథలీన్ ఉత్పత్తి చేసే పండ్లతో బ్రకోలీని పెడితే అది త్వరగా పాడవుతుంది. అందుకే వాటిని ఈ పండ్లతో కలిపి పెట్టొద్దు.. ఆకుకూరలతో ఇవి వద్దు.. ఆకు కూరలు తాజాగా ఉండాలంటే వాటిని సెపరేట్‌గా ప్యాక్ చేసి పెట్టాలి. వీటికి దగ్గర్లో పుచ్చకాయ, ద్రాక్ష, యాపిల్స్ వంటి ఇథలీన్ రిలీజ్ చేసే పండ్లతో కలిపి పెట్టొద్దు. దీని వల్ల ఆకుకూరలు త్వరగా పాడవుతాయి. అందుకే వీటికి సెపరేట్‌గా పెట్టండి.

# గులాబీ మొక్కకి పూలు ఎక్కువ పూయాలంటే...

వర్షాలు మొదలయ్యాయి. ఈ సమయంలో చాలా మంది మొక్కలు పెడుతుంటారు. పూ మొక్కలు అంటే చాలా మందికి ఇష్టం. ఇందులో గులాబీలు ప్రత్యేకం. మరి ఆ చెట్లకి పువ్వులు ఎక్కువగా పూయాలంటే ఏం చేయాలి.
గులాబీ మొక్కకి పూలు ఎక్కువ పూయాలంటే ఇలా చేయండి.. కొంతమంది మొక్కలు పెంచుతారు. అలాంటప్పుడు కొన్ని పొరపాట్లు కూడా ఉంటాయి. అలానే గులాబీ మొక్కలు పెంచేటప్పుడు కూడా కొన్ని తప్పులు చేస్తుంటారు. మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే మనం కొన్ని విషయాలు పాటించాలి. అప్పుడే అవి ఎక్కువ పూలు పూస్తాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం. కొనేటప్పుడు.. మీరు గులాబీ మొక్కను కొనేటప్పుడు ఆల్రెడీ పూలు ఉంటే వాటిని తీసి వేయండి. అప్పుడే కొమ్మలు మాత్రమే పెరుగుతాయి. గులాబీ మొగ్గలు వస్తాయి. కాబట్టి, కొనేటప్పుడు ఏమైనా పూలు వుంటే తీసేయండి. ఎక్కడ నాటాలి.. గులాబీ మొక్కల్లో చాలా రకాలు ఉన్నాయి. కాబట్టి, మనం ఏది కొంటున్నామో కూడా తెలుసుకోవాలి. గులాబీలను వెలుతురు ఉన్న ప్రదేశంలో పెట్టాలి. రెగ్యులర్‌గా ప్లేసెస్ మార్చొద్దు. తర్వాత దీనికి మంచి కంపోస్ట్ రిచ్ మట్టిని వాడాలి. కనీసం





రెండు అడుగుల లోతులో గులాబీలను నాటండి. మీరు కంపోస్ట్, మట్టిని కలిపి వాడొచ్చు.
నీరు పోయడం.. గులాబీలకు నీరు పోయడం కూడా చాలా ముఖ్యం. పొడి వాతావరణంలో నీరు సరిగ్గా పట్టాలి. నీరు పోసేటప్పుడు ఆకులపై నీరు పడకుండా చూడాలి.
వేప మిశ్రమం.. గులాబీ మొక్కలు ఆరోగ్యంగా ఉండాలంటే మట్టితో పాటు వేప పొడి కలిపి గులాబీ మొక్కలు నాటాలి. ఇది ఎక్కువగా ఎరువుల దుకాణాల్లో దొరుకుతుంది ఇలా నాటితే పురుగులు పట్టకుండా మొక్కలు ఆరోగ్యంగా ఉంటాయి. రాలుతున్న పూలు.. ఎప్పటికప్పుడు రాలే పూలను తీసేయాలి. దీని వల్ల కొత్త పూలు వస్తాయి. గులాబీలు వసంతకాలం నుండి చివరి శరదృతువు వరకు విసకిస్తాయి. వాటిని చూసినప్పుడల్లా రాలుతున్న పూలని తీసేయాలి.
పురుగు మందులు.. అదే విధంగా, గులాబీ మొక్కలకి బయట దొరికే పురుగు మందులు బదలు ఇంట్లోనే కొన్ని సహజ క్రిమి సంహారకాలు తయారు చేయొచ్చు. అందుకోసం వేపాకులు తీసుకుని అందులో వెల్లుల్లి తొక్క వేసి మొత్తగా మిక్సీ పట్టి ఈ మిశ్రమాన్ని ఫిల్టర్ చేసి స్ప్రే బాటిల్‌లో వేయాలి. దీనిని స్ప్రే చేస్తుంటే చీడపీడలు, కీటకాలు, చీమలు వదులుతాయి.



# పిల్లల గది ఇలా డిజైన్ చేస్తే..





పిల్లల రూమ్ డిజైన్ చేయడం..
తల్లిదండ్రులకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. పిల్లలకు నచ్చేలా, వారి ఇష్టాలకు అనుగుణంగా రూమ్ డిజైన్ చెయ్యాలనుకుంటారు. పిల్లల రూమ్ ఎలా డిజైన్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.
తల్లిదండ్రులకు ఎప్పుడూ ఎగ్జైటింగ్‌గానే ఉంటుంది. పిల్లల గది డిజైన్ చేయడం అంత ఈజీ కాదు. పిల్లలకు ఏమి ఇష్టం, ఆసక్తి, వారి ఆలోచనలను దృష్టిలో ఉంచుకుని వారి గదిని ఆలంకరించాలి. చిన్నారుల్లో సృజనాత్మక శక్తిని మేల్కొలిపేలా, ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగించేలా వాళ్ల గది డిజైనింగ్ ఉండాలి. పిల్లలకు అదే ప్రపంచం.. ఆ గదిలోనే ఆడతారు, చదువుకుంటారు, నిద్రపోతుంటారు. పిల్లల రూమ్ డిజైన్ చేసేప్పుడు.. గుర్తుపెట్టుకోవలసిన ముఖ్యమైన విషయాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.
పిల్లలు ఎక్కువగా ముదుర రంగులను ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. వారి రూమ్‌లో ఒకే గోడకు ముదురు రంగులు వేయించండి. మానసిక శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం చిన్న పిల్లలు ఎరుపు, నీలం, పసుపు రంగులను ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. ఇవి కాకుండా ఆకుపచ్చ, పర్పుల్ కూడా వారికి నచ్చుతాయి. మొత్తం అంతా ఒకే రంగు కాకుండా గదిలో వేర్వేరు చోట్ల వేర్వేరు రంగులను వేయించండి. ఒక గోడ మీద కార్టూన్‌లు, బొమ్మలు, వాళ్ల ఫేవరెట్ కార్టూన్, కథల్లోని పాత్రలను గోడ మీద వేయించవచ్చు.
కార్టూన్లు, బొమ్మలతో వాల్‌పేపర్లు వస్తున్నాయి. వాటిని గోడమీద అంటించొచ్చు. ప్రయాణాలంటే ఇష్టపడుతున్నా, వారిలో అటువంటి ఆలోచనలు తేవాలన్నా ప్రపంచ పటం వాల్‌పేపర్‌గా ఉంటే బావుంటుంది. స్టార్స్, ట్రైయాగిల్స్, సర్కిల్ లాంటి పిల్లలకు స్పషల్‌గా ఉంటాయి.
చిన్నారుల కోసం ఫర్నీచర్, మంచం లాంటివి కొనేప్పుడు ఆకారాల్లో, రంగుల్లో ఆకర్షణీయంగా, భిన్నంగా ఉండేట్టు చూడాలి. బెడ్ అందంతో పాటు పిల్లల భద్రత, సౌకర్యాలకు కూడా ప్రాధాన్యమివ్వాలి. పిల్లల పరుపు మరీ గట్టిగా ఉండకుండా చూసుకోవాలి. కొద్దిగా మెత్తగా ఉంటే పిల్లలు ఇష్టపడతారు. ఎక్కువ మంది పిల్లలు ఉన్నట్లయితే ప్లేస్ అడ్జెస్ట్‌మెంట్ చాలా ముఖ్యం. ఈ పరిస్థితి ఉంటే.. బంక్ బెడ్‌లు, ట్రండల్ పుల్ అవుట్ బెడ్‌లు ఎక్కువ స్థలాన్ని ఆక్రమించవు. కొన్ని ఫర్నిచర్ ఐటెమ్‌లలో, డ్రాయర్‌లను బంక్ బెడ్ మెట్లలోకి నిర్మించవచ్చు స్టడీ ఎసెన్షియల్‌లను స్టోర్ చేయడానికి వీటిని ఉపయోగించవచ్చు. పిల్లలు చదువుకోవడానికి ఓ మూల టేబులు, చైర్ ఎరేంజ్ చెయ్యాలి. మంచంలోనే చాక్‌బోర్డులను ఏర్పాటు చేసుకోవడం ఇప్పటి పిల్లల గదుల ప్రత్యేకత. పిల్లలు యాక్టివ్‌గా ఉంటారు. వాళ్ల గదిలోనే అటూ ఇటూ తిరుగుతూ ఆడుతూ ఉంటారు. వాళ్ల సేఫ్టీని దృష్టిలో ఉంచుకుని రూమ్ డిజైన్ చేయడం మంచిది. ఫర్నిచర్ స్ట్రాంగ్‌గా, క్వాలిటీగా ఉండేలా చూసుకోవాలి. ఫర్నిచర్ అంచులు గుండ్రంగా ఉండాలి. రాత్రిళ్లు నిద్రపోయే ముందు లైట్స్ ఆఫ్ చేస్తే పిల్లలు కొత్తలో భయపడతారు. చీకట్లో కూడా మెరిసేలా సీలింగ్‌కు మెటాలిక్ రంగులు వేస్తే చీకట్లోనూ భయం లేకుండా నిద్రపోతారు. పిల్లల గదిలో కంటికి శ్రమ కలిగించని ఫ్లోరోసెంట్ బల్బులను వాడాలి.

# ఏసి కచ్చితంగా రిపేర్ చేయించాలి..

ఎండాకాలంలో చాలా మంది ఏసీలు వాడుతుంటారు. వీటిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా మెంటెయిన్ చేయాలి. లేకపోతే దీనిని ఆస్వాదించలేం. కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చినప్పుడు వాటిని గుర్తించి రిపేర్ చేస్తే మంచి కూలింగ్ ఫీల్‌ని పొందగలం. అవేంటో ఇప్పుడు చూద్దాం. వేడి గాలి వచ్చినప్పుడు.. చాలా మంది ఏసీలను ఆస్వాదించాలనుకుంటారు వీటిని కొన్న కొత్తలో చల్లగా ఊటీలోనో, కొడైకెనాల్‌లోనో ఉన్నట్లుగా అనిపిస్తుంది. కానీ, రోజులు గడిచేకొద్దీ ఏసీ నుంచి వేడి గాలి వస్తుంటుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే.. ఏసి టెంపరేచర్‌ని రూమ్ టెంపరేచర్ కంటే తక్కువగా సెట్ చేయండి. అయినా వేడి గాలి వస్తుంటే ఓ సారి రిపేర్ చేయించడం మంచిది. గాలి రాకపోతే.. అదే విధంగా కొన్నిసార్లు సరిగ్గా గాలి రాదు. వెంటిలేషన్ లేకపోతే ఇలా జరుగుతుంది. మీ ఏసీ కెపాసిటీ సరిగ్గా లేకపోతేనే ఇలా అవుతుంది. కాబట్టి, ఓ సారి సర్వీసింగ్ చేయించడం మంచిది. దీని వల్ల ఏసి సరిగ్గా పనిచేస్తుంది. దీంతో పాటు కొంతమంది ఏసీలు ఆన్ చేసినప్పుడు ఎక్కువగా సౌండ్ వస్తుంటుంది. అలా రాకుండా ఉండాలంటే కచ్చితంగా ఓ సారి ఏసీ రిపేర్ చేయించాల్సిందే.. ఎక్కువగా చలిగా అనిపించినప్పుడు.. సాధారణంగా రూమ్ టెంపరేచర్ చల్లగా ఉంచేందుకే ఏసీలను వాడుతుంటారు. వీటికి అనుగుణంగానే ఏసీలు వాడినప్పుడు రూమ్ టెంపరేచర్ చల్లగా అయితే, ఆపరేటింగ్ సిస్టమ్ దానంతట అదే ఆఫ్ అవుతుంది. అలా జరగకుండా రూమ్‌లో ఇంకా చల్లదనం పెరుగుతుంటే కచ్చితంగా దీనిని రిపేర్ చేయించడం మంచిది. నీరు కారడం.. ఇది కూడా ఓ ముఖ్య కారణం. ఏసీ నుంచి నీరు కారడం కరెక్ట్ కాదు. ఇది ఏసి కండిషనింగ్ యూనిట్ ప్రాబ్లమ్, కాబట్టి, ఇలా జరిగినప్పుడు కూడా వెంటనే ఏసిని రిపేర్ చేయించడం బెస్ట్. దుర్వాసన వస్తుంటే.. ఏసీ వాడినప్పుడు వాసన కొద్దిగా తేడా వస్తుందా.. అయితే దీనికి కారణం సిస్టమ్ సరిగ్గా పనిచేయకపోవడం. కాబట్టి, ఈ టైమ్‌లో కూడా వెంటనే రిపేర్ చేయించాలి. రూమ్ మొత్తం ఒకే టెంపరేచర్.. అదే విధంగా ఏసీ ఆన్ చేసినప్పుడు రూమ్ మొత్తం ఒకే టెంపరేచర్ ఉండాలి. అంతేకానీ, ఒక్కో చోట ఒక్కో టెంపరేచర్ ఉంటే ఆపరేటింగ్ సిస్టమ్‌లో ప్రాబ్లమ్ ఉన్నట్లే. కాబట్టి, ఆ సమయం లో కచ్చితంగా ఏసి రిపేర్ చేయించాల్సిందే. కరెంట్ బిల్ ఎక్కువగా రావడం.. అదే విధంగా, ఏసి వాడినప్పుడు సాధార ణంగా కరెంట్ బిల్ ఎక్కువగా వస్తుంటుంది. ఇది సాధారణమే కానీ, మొదట్లో వాడినప్పుడు తక్కువగా వచ్చి రానురాను ఎక్కువగా వస్తే.. కచ్చితంగా రిపేర్ చేయించాల్సిందే.



# మిక్సీలో అల్లం రుబ్బుతున్నారా..





అల్లం, మసాలాలు, కొబ్బరి తురుము, ఇడ్లీ, దోశ పిండి ఇలా ఏవైనా సరే ప్రిపేర్ చేయడానికి మిక్సీని ఎక్కువగా వాడతారు. అన్ని అవసరాలకి అనుగుణంగా మిక్సీలను వాడుతుంటారు. అందులో కూరగాయలు కట్ చేయడం, చపాతీ పిండిని కలిపేందుకు కూడా డిజైన్ చేస్తున్నారు. దీంతో చాలా మంది వీటిని వాడుతూ ఆ విధంగానే తమ పనని ఈజీ చేసుకుంటున్నారు. కానీ, ఇలా చేసేటప్పుడు కొన్నింటిని గమనించాలని చెబుతున్నారు నిపుణులు.
చపాతీ పిండి.. చాలా మంది పిండిని కలిపేందుకు కూడా మిక్సీలను వాడుతుంటారు. దీనికోసం ప్రత్యేకంగా అట్టా నీడర్ ఉంటుంది. అందుకోసం వేసి పిండిని మెత్తగా కలుపుతారు. కానీ, పిండి త్వరగానే కలిసిపోతుంది. కానీ, చేతితో కలిపినట్లుగా ఉండదు. దీనివల్ల చపాతీలు కూడా బాగా రావు. కాబట్టి, చేతితో కలపడం మంచిది.
వేడి వేడి ఫుడ్స్.. వేడి వేడి ఫుడ్స్.. అదే విధంగా కొన్నింటిని ఫ్రై చేసి అవి వేడిగా ఉండగానే మిక్సీలో వేస్తారు చాలా మంది. అలా ఎప్పుడు చేయకూడదు. దీని వల్ల జార్ త్వరగా పాడవుతుంది. అంతేనా, విరిగిపోతుంది కూడా. అలా కాకుండా వాటిని కాస్తా గోరువెచ్చగా అయ్యేవరకూ ఉండి ఆ తర్వాత వాటిని మిక్సీ పట్టాలి. అల్లం వెల్లుల్లి.. అల్లం వెల్లుల్లిని చాలా మంది మిక్సీ జార్‌లోనే వేస్తారు. ఇది అందరూ చేసేదేగా ఎందుకు వద్దు అనుకుంటున్నారా.. వీటిని ఎక్కువ పరిమాణంలో చేస్తే త్వరగా అయ్యేందుకు మిక్సీ వాడొచ్చు. అదే తక్కువగా చేస్తే వాటిని చిన్న జార్‌లో వేసే బదులు చిన్న రోలులో వేయాలి. ఎందుకంటే, తక్కువగా వేస్తే అది ఆ బ్లేడ్స్‌లోనే చాలా వరకూ ఇరుక్కుంటుంది. త్వరగా బయటికి రాదు వాసన కూడా వస్తుంది. కాబట్టి, అలాంటి మసాలాలని చేత్తో నూరుకుంటేనే మంచిది. ఫ్రోజెన్.. చాలా మంది ఫ్రోజెన్ ఫుడ్స్ వాడుతుంటారరు. వీటిని అప్పుడే ఫ్రిజ్ నుంచి తీసి మిక్సీలో వేస్తే అది మెత్తగా అవ్వడానికి చాలా టైమ్ తీసుకుంటుంది. దీని వల్ల బ్లేడ్స్ త్వరగా అరిగిపోతాయి. అందుకే అలా చేయొద్దు కూరగాయలు... చాలా మంది కూరగాయల్ని కూడా చాపర్‌లో వేస్తుంటారు. కానీ, అలా వేయకపోవడమే మంచిది. ఇవన్నీ ఒకే పరిమాణంలో ఉండాలని అనుకుంటారు కానీ, అందులో ఏమైనా చిన్న చిన్న బ్యాక్టీరియా, పురుగులు వంటివాటిని గమనించలేం. అదే విధంగా, అన్నింటిని చాపర్‌లోనే వేయకూడదని గుర్తుపెట్టుకోండి.



# ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు...

ఏపీ: కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఈ క్రమంలో ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించబోతోంది. ఈ పథకం పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ వంటి ఐదు రకాల బస్సుల్లో అందుబాటులో ఉంటుంది. తిరుపతి-తిరుమల సప్తగిరి బస్సులు, అంతర్రాష్ట్ర సర్వీసులకు మినహాయింపు ఉంది. రద్దీని దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆర్టీసీని ఆదేశించింది.

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఫ్రీ బస్సు ప్రయాణ పథకాన్ని ఆగస్టు 15 నుంచి కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్త్రీ శక్తి పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. ఐదు కేటగిరీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించబోతున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలవుతోందని తెలిపింది. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డుతో ఈ బస్సుల్లో ఉచిత ప్రయాణించవచ్చిన పేర్కొంది.

అయితే, కొన్నింటికి మాత్రం ఫ్రీ బస్సు పథకం నుంచి మినహాయింపు ఉంది. తిరుపతి-తిరుమల మధ్య తిరిగే సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సులు, నాన్ స్టాప్, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఈ పథకం వర్తించదు. అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండదని స్పష్టం చేసింది. స్త్రీ శక్తి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని ప్రభుత్వం ఆదేశించింది. సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించింది. అలాగే, బస్టాండ్లలో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీకి ఆదేశాలు జారీ చేస్తూ రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే ఉత్తర్వులు వెలువరించారు.

ఇక, ఏపీఎస్ఆర్టీసీ అధీనంలోని మొత్తం బస్సుల్లో 74 శాతం అంటే 11,449 బస్సులు ఉండగా.. వీటిలో 8,458 బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణ పథకం అమలవుతుంది. అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, నాన్ ఏసీ స్లీపర్, ఏసీ, సప్తగిరి బస్సుల్లో కలిసి మొత్తం 2,991 బస్సులకు ఇది వర్తించదు. ఉచిత బస్సు ప్రయాణం కావడంతో మహిళల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉన్నందున రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సరిహద్దు రాష్ట్రాలైన కర్ణాటక, ఒడిశా, తమిళనాడు, తెలంగాణకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు ఈ పథకం వర్తించదు. అలాగే, అల్లూరి జిల్లాలోని పాడేరు, నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ఘాట్ రోడ్లలో నడిచే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం లేదు. ఫ్రీ జర్నీ పథకం వీటికి వర్తింపజేస్తే రద్దీ విపరీతంగా పెరిగి నడపడం కష్టమని అధికారులు భావిస్తున్నారు. ఇక, డ్రైవర్లు, కండక్టర్లను తగినంత మంది ఉండేలా చర్యలు తీసుకున్నారు.

# బస్సు ఆపలేదని డ్రైవర్‌పై మహిళ దాడి..

అనంతపురం: బస్సు కోసం చూస్తోన్న ఒక మహిళ.. తన స్టాప్ వద్ద డ్రైవర్ ఆపకపోవడంతో ఆగ్రహించింది. అక్కడ నుంచి ఆ బస్సు బైక్‌పై వెంబడించింది. కొద్ది దూరం వెళ్లాక ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసి ఆపించింది. అనంతరం ఆ బస్సు డ్రైవర్‌పై దాడి చేసింది.

తమ స్టాప్ వద్ద బస్సు అపలేదని ఆగ్రహించిన ఓ మహిళ.. బైక్‌తో వెంబడించి మరీ డ్రైవర్‌పై దాడి చేసింది. ఆపకుండా వెళ్లిపోవడంతో వాగ్వాదానికి దిగి.. చేయిచేసుకుంది. తోటి ప్రయాణికులు వారించినా ఆమె మాత్రం రెచ్చిపోయింది. విస్మయానికి గురిచేసే ఈ ఘటన అనంతపురం జిల్లాలో చోటుచేసుకుంది. ఏపీఎస్ఆర్టీసీకి చెందిన పల్లెవెలుగు బస్సు.. అనంతపురం నుంచి కళ్యాణదుర్గానికి వెళ్తోంది. మార్గమధ్యంలో నడిమివంక వద్ద ప్రయివేట్ ఉద్యోగం చేస్తోన్న సుచరిత అనే ఓ మహిళ బస్సుకు వేచిచూస్తోంది. కానీ, ఆ స్టాప్‌లో బస్సు ఆగకుండా వెళ్లడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో దాని వెనుకే వస్తోన్న ఓ బైక్‌ను ఎక్కి బస్సు వెంబడించింది. బస్సును ఓవర్ టేక్ రోడ్డుకు అడ్డంగా బైక్‌తో నిలబెట్టి ఆపేసింది. అనంతరం డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగింది. ఎందుకు ఆపవని గొడవ పెట్టుకుంది. అంతటితో ఆగకుండా అతడిపై చేయికూడా చేసుకుంది. తోటి ప్రయాణికులు వారించినా ఆమె వినిపించుకోలేదు. డ్రైవర్ కాలర్ పట్టుకుని చెంప పగులగొట్టింది. ఈ తతంగాన్ని తోటి ప్రయాణికులు వీడియో తీయడంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె దాడిచేయడంతో సహనం కోల్పోయిన డ్రైవర్ చెయిఎత్తి.. మళ్లీ వెనక్కి తగ్గడం.. ఆడదానికి కాబట్టి బతికిపోయావు అనడం వీడియోలో స్పష్టంగా వినిపిస్తోంది. ఆమె మాత్రం స్టాప్‌లో ఉన్న నేను బస్సు ఆపమంటే.. నన్ను చూసి నవ్వుకుంటూ ముందుకు పోనిచ్చాడని ఆరోపించింది. ఆ బస్సులోని మిగతా ప్రయాణికులు.. పోలీస్ స్టేషన్‌కు పోనివ్వమంటూ డ్రైవర్‌కు సలహా ఇవ్వడం గమనార్హం. అటు, ఈ ఘటనపై డ్రైవర్ నటేష్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది.

గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇలాంటివి రోజూ ఎన్ని సంఘటలు జరుగుతాయో. మహిళలకు ఫ్రీ బస్సు పథకం అమలవుతోన్న తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో సిగపట్లు, వాగ్వాదాలు, ఘర్షణలు నిత్యకృత్యంగా మారిపోయాయి.

# వారందరికీ పింఛన్లు కట్.. రెండోసారి నోటీసులు..

ఏపీ: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంలో అనర్హుల ఏరివేతకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా దివ్యాంగ పింఛన్లలో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సదరం శిబిరాల ద్వారా వైకల్య పరీక్షలు నిర్వహించారు. అయితే కొంతమంది లబ్ధిదారులు ఈ పరీక్షలకు హాజరుకాలేదు. అలాంటి వారికి ఇప్పటికే నోటీసులు పంపించారు. అయితే ఇప్పటికీ కొంతమంది లబ్ధిదారుల నుంచి స్పందన లేనట్లు సమాచారం. దీంతో మరోసారి నోటీసులు పంపిస్తున్నారు. సదరం శిబిరాలలో వైకల్య పరీక్షలు చేయించుకోనివారికి ఆగస్ట్ నెలలో పింఛన్ కూడా కొన్నిచోట్ల పంపిణీ చేయనట్లు సమాచారం.



ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల కింద ఏపీ ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి పింఛన్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. జూన్ నెలలో అధికార పగ్గాలు చేపట్టగానే పింఛన్ల పెంపు నిర్ణయాన్ని టీడీపీ కూటమి సర్కారు అమలు చేసింది. అయితే దివ్యాంగుల పింఛన్ల జారీలో అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వం భావిస్తోంది. వైకల్యం తక్కువగా ఉన్నవారు కూడా వైకల్యంగా ఎక్కువగా ఉన్నట్లు సర్టిఫికేట్ల ద్వారా చూపించి పింఛన్ పొందుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో అలాంటి అనర్హులపై చర్యలకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగానే దివ్యాంగ పింఛన్లలో అనర్హులను గుర్తించేందుకు ఏపీ ప్రభుత్వం విచారణ చేపట్టింది. 2025 ఫిబ్రవరి నెల నుంచి సదరం శిబిరాలను నిర్వహిస్త్తున్నారు. దివ్యాంగ పింఛన్ పొందుతున్నవారిని పునఃపరిశీలించి.. వైకల్య శాతం 40 కంటే తక్కువగా ఉన్నవారిని గుర్తించారు. సదరం శిబిరాలకు రావాలంటూ నోటీసులు జారీ చేయగా.. కొంతమంది గైర్హాజరయ్యారు. అలాంటి వారికి ఆగస్ట్ నెలలో పింఛన్లు అందించలేదు. అయితే కొంతమంది సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్ల సాయంతో జిల్లా అధికారులకు రిపోర్ట్ చేయటంతో.. పింఛన్ సొమ్ము పొందగలిగారు. మరికొంతమంది లబ్ధిదారుల నుంచి నోటీసులపై ఎలాంటి స్పందనా లేదు. సదరం పునఃపరిశీలనకు రావాలంటూ సెర్ప్ జారీ చేసిన నోటీసులకు బదులు లేదు. ఈ నేపథ్యంలో.. ఇలాంటి వారికి రెండోసారి నోటీసులు పంపిస్తున్నారు అధికారులు. సదరం శిబిరాల్లో వైకల్య పరీక్షలకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించారు. తేదీలు, కేటగిరీల వారీగా నోటీసులు జారీ చేశారు.

మరోవైపు సదరం కేంద్రాలలో వైకల్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత ఆ పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయకపోవటం వలన కూడా ఆగస్ట్ నెలలో కొంతమందికి పింఛన్లు రాలేదని సమాచారం. ఇదిలా ఉంటే.. వైద్యుల కొరత, ఇతరత్రా కారణాలతో కొన్నిచోట్ల సదరం పునఃపరిశీలనలో జాప్యం జరుగుతోంది. ఈ పునః పరిశీలన పూర్తి చేసి.. అనర్హులను ఏరివేసి, మరింత మంది అర్హులకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం భావిస్తోంది.

# మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్..



వైఎస్సార్ కడప: ఏడాదిన్నర నుంచి ప్రయత్నిస్తే ఇప్పటికి శేషాచలం అడవుల్లోని ఎర్ర చందనాన్ని అక్రమంగా తరలిస్తూ.. సొమ్ముచేసుకుంటున్న ముఠాలను పట్టుకునేందుకు పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది చేస్తోన్న ప్రయత్నాలు కొంతమేర ఫలిస్తున్నాయి. అయినాసరే కొన్నిసార్లు వారిపైనే దాడిచేసి.. ప్రాణాలు సైతం తీయడానికి స్మగ్లర్లు వెనుకాడటం లేదు. తాజాగా, మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్‌ను కడప జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఏడాదిన్నరగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు.. చివరకు లంకమల్ల అటవీ ప్రాంతంలో పట్టుబడ్డాడు. అతడి వద్ద 80 కిపైగా దుంగలు లభ్యమయ్యాయి.

రాష్ట్రంలో మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. కరుడగట్టిన స్మగ్లర్ నాగదస్తగిరి రెడ్డిని వైఎస్సార్ కడప జిల్లా పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఏడాదిన్నర నుంచి పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాను అదుపులోకి తీసుకున్నట్టు జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. ఎర్రచందనం దుంగలను దేశ రాజధాని ఢిల్లీకి తరలిస్తుండగా పక్కా సమాచారంతో దాడులు చేసి లంకమల్ల అటవీ ప్రాంతంలో పట్టుకున్నట్టు ఎస్పీ చెప్పారు. దస్తగిరి రెడ్డిపై రెండుసార్లు పీడీ యాక్టు కింద కేసులు, 86 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులతో పాటు 32 దొంగతనం కేసులు ఉన్నట్లు విచారణలో వెల్లడయ్యిందని ఎస్పీ వివరించారు.

అతడితో పాటు మరో ఐదుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్టు చాపాడ పోలీసులు పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి టన్ను బరువున్న 52 ఎర్రచందనం దుంగలు, రవాణాను ఉపయోగించిన రెండు కార్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు. కడప, చిత్తూరు, అనంతపురం పరిధిలో విస్తరించి ఉన్న శేషాచలం అడవుల్లో లభించే ఎర్రచందనానికి అంతర్జాతీయ స్థాయిలో భారీ డిమాండ్ ఉంది. అక్కడ సహజసిద్ధంగా పెరిగే ఎర్ర చందనం ప్రపంచంలోనే అత్యంత అరుదైందిగా గుర్తింపు పొందిది.

దీంతో కేటుగాళ్లు శేషాచలం అడవుల్లోకి దొంగతనంగా ప్రవేశించి చెట్లను నరికేస్తున్నారు. అటవీ శాఖ సిబ్బంది కళ్లుగప్పి వివిధ మార్గాల్లో వాటిని సరిహద్దులు దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఏటా వేలాది చెట్లు తరిగిపోతున్నాయి. అంతేకాదు, అటవీ అధికారులు, పోలీసులకు ఎర్రచందనం స్మగ్లింగ్ ముఠాలు సవాల్ విసురుతున్నాయి. స్మగ్లింగ్ కోసం ఎంతకైనా తెగిస్తున్న ముఠాలు.. తమను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే అధికారులపై దాడులకు దిగుతున్నారు. ఒక్కోసారి ప్రాణాలు తీయడానికైనా ముఠాలు వెనుకాడటం లేదు. ఇటువంటి ఘటనలు తరుచూ చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఈ అంశంపై రాష్ట్ర అటవీ పర్యావరణ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. కర్ణాటక ప్రభుత్వంతోనూ సంప్రదించిన విషయం తెలిసిందే.

**పీలేరులో 15 ఎర్రచందనం దుంగలు పట్టివేత**

గత నెలలో అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం కావలపల్లి వద్ద డంపింగ్ కేంద్రం బయటపడింది. ఎర్రచందనం దుంగలను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు.. వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. దీంతో వెంటనే స్మగ్లర్లు, కూలీలు పోలీసులపై దాడిచేసి పరారయ్యారు. ఈ క్రమంలో తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే వ్యక్తి పట్టుబడగా.. అతడి నుంచి రూ.80 లక్షల విలువైన 26 ఎర్రచందనం దుంగలు, మారణాయుధాలు స్వాధీనం చేసుకున్నారు.

## మానవత్వం చూపిన
# కేంద్ర మంత్రి పెమ్మసాని

కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గొప్ప మనసు చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడికి ఆయన వెంటనే ప్రథమ చికిత్స చేసి, తన కాన్వాయ్‌లోని కారులో అతడ్ని ఆసుపత్రికి తరలించి ప్రాణపాయం నుంచి రక్షించారు. ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా దుగ్గిరాల వద్ద జరిగిన ఓ ప్రమాదంలో, వెంకటేశ్వరరావు అనే వ్యక్తి లారీ ఢీకొనడంతో గాయ పడగా, మంత్రి వెంటనే స్పందించి ఆదుకున్నా రు. కేంద్ర మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడికి ప్రథమ చికిత్స చేసి.. తన కాన్వాయ్‌లో ఆసుపత్రికి తరలించారు. దుగ్గిరాల సీసీఎల్ ఫ్యాక్టరీలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని పాల్గొన్నారు. ఆ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన తిరిగి వెళుతుండగా... కాన్వాయ్ రేవేంద్రపాడు వద్దకు చేరుకుంది. ఈ సమయంలో రహదారి పక్కనే గాయాలతో పడి ఉన్న వృద్ధుడిని మంత్రి గమనించారు. వెంటనే కారు నిలిపి.. ఆ వృద్ధుడి వద్దకు వెళ్లిన ఆయన.. స్థానికుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు.



వెంకటేశ్వరరావు తన మోపెడ్‌పై వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన ఓ లారీ అతడి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో కిందపడిపోయిన అతడి చేతికి తీవ్ర గాయమైంది. గాయాలై రక్తం కారుతూ బాధతో విలవిలలాడుతోన్న ఆ వృద్ధుడి పరిస్థితి చూసి కేంద్ర మంత్రి వెంటనే స్పందించారు. అతడికి డాక్టర్ పెమ్మసాని ప్రథమ చికిత్స చేశారు. స్వయంగా ఆయనే గాయానికి కట్టుకట్టి, తన కాన్వాయ్‌లోని ఓ కారులో చికిత్స కోసం మంగళగిరిలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లా రు. మంత్రి స్పందించ దంతో వృద్ధుడికి ప్రాణాపాయం తప్పింది. అంతకు ముందు తెనాలి రైల్వే స్టేషన్‌ను కేంద్ర మంత్రి పెమ్మసాని సందర్శించారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజాతో కలిసి తెనాలి స్టేషన్‌లో జరుగుతోన్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ..

కేంద్రంలోని ఎన్డీయే సర్కారు అమృత్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టులకు దీటుగా ఆధునీకరిస్తోందని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఇందులో భాగంగానే తెనాలి రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తోందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నిర్దేశించిన గడువు డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తి చేయాలని అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు. అలాగే, తమ దృష్టికి స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని హామీ ఇచ్చారు.

# మరో నాలుగు రోజులు వానలు..

ఏపీ: రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. సోమ, మంగళవారాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే అల్పపీడనం ఏర్పడనుందని.. దీని ప్రభావంతో బుధ, గురువారాలలో దక్షిణ కోస్తా ప్రాంతంలో మోస్తారు వర్షాల నుంచి భారీ వర్షాలు కురవవచ్చని అంచనా వేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్య గమనిక. ఏపీకి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వచ్చే నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఆగస్ట్ 13వ తేదీన బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనికి తోడు దక్షిణ కోస్తాంధ్ర మీదుగా ఉపరితలం ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేశారు. వీటి ప్రభావంతో ఏపీలో వచ్చే నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. సోమవారం, మంగళవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. అలాగే ఆగస్ట్ 13, 14వ తేదీలలో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షానికి తోడు పలుచోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని అంచనా వేసింది.

# పోలీసులకు సవాల్ విసురుతున్న మిస్టరీ..

ఒంగోలు: జూలై 30వ తేదీ.. కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల సమీపంలో ఓ మహిళ మృతదేహం స్థానికులకు కనిపించింది. సముద్రం నుంచి ఒడ్డుకు మహిళ మృతదేహం కొట్టుకురావటంతో స్థానికులు భయపడిపోయారు. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలెట్టారు. అసలు ఈ మహిళ ఎవరు.. ప్రమాదవశాత్తూ సముద్రంలో పడిపోయారా లేక ఆత్మహత్య చేసుకున్నారా అనే దానిపై ఆరా తీస్తున్నారు.

అలాగే మహిళ కనిపించడం లేదంటూ ఆ చుట్టుపక్కల ఎలాంటి మిస్సింగ్ కేసు కూడా నమోదు కాలేదు. దీంతో ఎవరా మహిళా.. ఎలా చనిపోయిందనే దానిని కనిపెట్టే పనిలో పోలీసులు పడ్డారు. మహిళ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అలాగే మహిళ శరీరంలో నుంచి కొన్ని భాగాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు.. ఒంగోలు నగర పరిధిలోని అగ్రహారం జగనన్న కాలనీ.. స్థానిక కాలనీ వాసులకు ఓ నీటి కుంటలో యువకుడి మృతదేహం కనిపించింది. వెంటనే పోలీసుల కు సమాచారం అందించారు. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీ లించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ ఘటన జరగడానికి సరిగ్గా నాలుగు రోజుల ముందే తన కొడుకు కనిపించడం లేదంటూ నెల్లూరు జిల్లా బోగోలుకు చెందిన ఓ మహిళ పోలీ సులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లో బేల్దారిగా పనిచేసే తన కొడుకు కనిపించడం లేదని కొత్తపట్నం పోలీసులను ఆశ్రయించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ యువతి కోసం జూలై 29న ఇక్కడికి వచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళ ఫిర్యాదుపై దర్యాప్తు జరిపిన కొత్తపట్నం పోలీసులు .. యువతి కోసం వచ్చిన యువకుడిపై దాడి జరిగినట్లు గుర్తించారు. ఆ తర్వాత అతను అదృశ్యమైనట్లు నిరారించుకున్నారు. నీటికుంటలో దొరికిన యువకుడి మృతదేహం అతనిదేనని భావించి కుటుంబీకులకు సమా చారం కూడా అందించారు. అంత్యక్రియలు నిర్వహించడానికి ముందు మృతదేహం నుంచి కొన్ని భాగాలు సేకరించి డీఎన్ఏ పరీక్షల కోసం పంపించారు. యువకుడి విషయంలో అనుమానం కలగటంతో.. కొత్తపట్నం పోలీసులు కరీంనగర్‌లో ఉంటున్న అతని భార్యను కలిసేందుకు వెళ్లారు. అయితే ఈ విషయం తెలిసిన యువకుడి భార్య.. తానుం టున్న గది ఖాళీచేసి వెళ్లిపోయారు. దీంతో పోలీసులకు ఈ కేసు మరిన్ని తలనొప్పులు తెచ్చిపెట్టింది. ఇదే సమయంలో చనిపోయాడని అనుకుంటున్న యువకుడి నుంచి పోలీసులకు వీడియో కాల్ వచ్చినట్లు సమాచారం. తన భార్య కోసం గాలిస్తున్నారని తెలుసుకున్న యువకుడు.. వీడియో కాల్ ద్వారా పోలీసులకు ఫోన్ చేసినట్లు తెలిసింది. ఆ తర్వాత ఆ యువకుడు, అతని భార్య ఫోన్లు స్విఛాఫ్ చేసుకున్నారు. దీంతో సముద్రంలో కొట్టుకువచ్చిన మహిళ మృతదేహం ఎవరది.. నీటికుంటలో దొరికిన యువకుడి డెడ్ బాడీ ఎవరిదనేదీ పోలీసులకు అంతుచిక్కని మిస్టరీగా మారింది.

# శ్రీశైల మల్లన్న భక్తులకు ఇకపై సమస్య ఉండదు..!

శ్రీశైలం: మల్లికార్జునస్వామి దర్శనంతో పాటు నల్లమల అటవీ అందాలను చూసేందుకు వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. దీంతో ఇరుకుగా ఉండే ఘాట్ రోడ్లు వాహనాలతో కిక్కిరిసపోతున్నాయి. ఒక్కోసారి కిలోమీటర్ల మేర నిలిచిపోయి.. ముందుకు వెళ్లలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా సాంకేతికత సాయం తీసుకుంటున్నారు. దీని సాయంతో రద్దీని పర్యవేక్షిస్తూ.. భక్తులు, యాత్రికులకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు.

ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలతో ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు వర్ణనాతీతం. రోజు రోజుకూ రద్దీ పెరుగుతుండటంతో ఒక్కోసారి కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతాయి. ముందుకు కదల్లేక.. వెనక్కి వెళ్లలేక నానా అవస్థలు పడుతుంటారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు పోలీసులు వినూత్నంగా ఆలోచించారు. ట్రాఫిక్ పెరుగుతుండడంతో క్రమబద్ధీకరించడానికి డ్రోన్లను వినియోగిస్తున్నారు. వారాంతాల్లో శ్రీశైలం-హైదరాబాద్ ఘాట్ రోడ్లు భక్తులు, పర్యాటకులతో నిండిపోతుంటాయి. కిలోమీటర్ల కొద్ది వాహనాలు నిలిచిపోయి.. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితి. వర్షాకాలంలో ట్రాఫిక్ కష్టాలు వర్ణించలేం. ఆగస్టు, సెప్టెంబరు మధ్య శ్రీశైలం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తే సమయంలో అయితే ఇంకా చెప్పనక్కర్లేదు. గేట్లను దాటి.. పరవళ్లు తొక్కుతూ కిందకు వచ్చే కృష్ణమ్మ.. ఆ మనోహరమైన దృశ్యాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతారు. దీంతో ఘాట్ రోడ్డులో వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది.. దాదాపు 10 కిలోమీటర్లకుపైగా వాహనాలు నిలిచిపోతాయి.. లింగాల గట్టు నుంచి బ్రహ్మగిరి వరకు ముందుకు వెళ్లే పరిస్థితి ఉండదు. ఘాట్ రోడ్డు కావడం వల్ల రద్దీ ఎక్కువైతే ప్రమాదాలు కూడా జరుగుతుంటాయి. దీంతో ట్రాఫిక్‌ను క్లియర్ చేయడం పోలీసులకు పెద్ద టాస్క్‌గా మారింది. కార్తీకం వంటి మాసాల్లోనూ శ్రీశైల మల్లికార్జునుడి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివస్తుంటారు.

ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ అధికారుల చర్యలు చేపట్టారు. ట్రాఫిక్, వాహనాల రద్దీని తెలుసుకోడానికి డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. దీని సాయంతో ఎప్పటికప్పుడు ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సీఐ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలను పరిశీలిస్తోన్న పోలీసులు.. ట్రాఫిక్ కారణంగా భక్తులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. డ్యామ్ చుట్టుపక్కల ప్రాంతాల్లో టెక్నాలజీని వినియోగించిన నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్టు చెబుతున్నారు. అలాగే, ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ప్రత్యేక మొబైల్ టీమ్‌లను ఏర్పాటు



చేశారు. ఇటువంటి చర్యలు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు. అయితే, నల్లమల రిజర్వ్ ఫారెస్ట్ కావడంతో రాత్రిపూట ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. ఇది కూడా ట్రాఫిక్‌కు కారణమవుతుంది.



## హైడ్రాకు షాకిచ్చిన మార్షల్స్..

హైదరాబాద్: హైడ్రా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ హైడ్రాకు ముందు ఒకలా.. హైడ్రా తర్వాత మరోలా ఉందంటూ చాలా మంది వ్యాపారులు భావిస్తున్నారు. భూములు కొనాలంటే.. ఆలోచించే పరిస్థితులు నెలకొన్నాయి. తీసుకునే ల్యాండ్ చెరువు పరిధిలో ఉందా.. అసైన్డ్ ల్యాండ్ కేటగిరిలో ఉందా అనేవి క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ల్యాండ్ కొనుగోలు చేస్తున్నారు. అయితే హైడ్రా ఏర్పాటు తర్వాత అందులో పని చేసే మార్షల్స్ ప్రస్తుతం ఓ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త రూపు తెచ్చిన 'హైదరాబాద్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ అథారిటీ' ప్రస్తుతం తీవ్ర ఆందోళనతో వార్తల్లో నిలిచింది. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో.. హైడ్రా సిబ్బంది అయిన మార్షల్స్ తమ జీతాలు తగ్గించడంపై నిరసన తెలుపుతున్నారు. దీంతో నగరంలో హైడ్రా అత్యవసర సేవలు నిలిచిపోయాయి.

హైడ్రా మార్షల్స్ సమస్యలు, డిమాండ్లు..

హైడ్రాలో పనిచేసే మార్షల్స్ ఎక్కువగా మాజీ సైనిక ఉద్యోగులు. వీరిని 2020లో జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో నియమించారు. వీరు ప్రస్తుతం హైడ్రాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే.. ప్రభుత్వం తమ జీతాలను తగ్గించడంతో వారంతా విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. దీనితో హైడ్రా కంట్రోల్ రూమ్, శిక్షణ, ప్రజావాణి సేవలకు అంతరాయం ఏర్పడింది. గ్రేటర్ హైదరాబాద్‌లోని 150 డివిజన్లలో ఈ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి.

మార్షల్స్ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ రంగనాథ్‌ను సంప్రదించనున్నారు. వారి ప్రధాన డిమాండ్లలో.. వేతనాల తగ్గింపుపై వెనక్కి తీసుకోవడం ముఖ్యమైనది. తమ జీతాలు పెంచాలని, లేదా కనీసం గతంలో ఉన్న వేతనాలను కొనసాగించాలని కోరుతున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో 8 గంటలకు మించి పనిచేస్తే, అదనపు సమయానికి వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ పనికి తగ్గట్టుగా వసతులు కల్పించాలని కోరుతున్నారు.

మరోవైపు.. నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో హైడ్రా మార్షల్స్ నిరసన చేపట్టడం ప్రజలందరినీ కలవరపెడుతోంది. ఇలాంటి సమయంలో అత్యవసర సహాయం అవసరమైతే ఎవరు స్పందిస్తారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని, వారి సమస్యలను పరిష్కరించి, సాధారణ సేవలను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. హైడ్రా మార్షల్స్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయం వెనుక లోతైన చర్చలు గత వారం రోజులుగా జరుగుతున్నాయని సమాచారం.

హైదరాబాద్‌లోని హైడ్రా మార్షల్స్ జీతాలు తగ్గించారనే వార్తలపై నిరసన వ్యక్తం చేసినప్పటికీ.. ఆ సమస్యకు త్వరగానే పరిష్కారం లభించినట్లు తెలుస్తోంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ విషయంలో జోక్యం చేసుకుని.. జీతాల్లో ఎలాంటి కోత ఉండదని, గతంలో అందుకున్న వేతనాలే కొనసాగుతాయని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ హామీతో మార్షల్స్ తమ ఆందోళనను ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది.

## 'త్వరగా లాగ్ అవుట్ అయి ఇళ్లకు వెళ్లిపోండి'..

### ఉద్యోగులకు హైదరాబాద్ పోలీసుల సూచన

హైదరాబాద్: నేడు సాయంత్రం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. ఐటీ ఉద్యో గులు మధ్యాహ్నం 3 గంటల నుంచే లాగ్ అవుట్ కావాలని కోరారు. ఇది ఉద్యోగుల భద్రతకు, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, అత్యవసర సేవలకు సహాయపడు తుందని తెలిపారు. ప్రజలు సురక్షితంగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను మానుకోవాలని పోలీసులు ట్వీట్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆదివారం రాత్రి కూడా నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపైకి వరద నీరు చేరుతోంది. చాలా ఏరియాల్లో రహదారులు చెరువుల్లా మారుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవటంతో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ఐటీ కారిడార్‌లోనూ రహదారులపై భారీగా వరద చేరటంతో కి.మీ మేర ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పలు కంపెనీలు, ఐటీ ఉద్యోగులకు కీలక సూచన జారీ చేశారు. ఇవాళ సాయంత్రం భారీ వర్షం కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ముందుస్తుగా అలర్ట్ జారీ చేశారు. అన్ని కంపెనీలు, ఉద్యోగులు మధ్యాహ్నం 3 గంటల నుంచి లాగ్ అవుట్‌లను ప్లాన్ చేసుకోవాలని సూచించారు. సాయంత్రం వర్షం కురిసే అవకాశం ఉన్నందున ముందుగానే లాగ్ అవుట్ అయి ఇళ్లకు చేరుకోవాలని సూచిస్తున్నారు. తద్వారా ఉద్యోగుల భద్రతకు, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, అత్యవసర సేవలకు సజావుగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలను అందుకు అనుగుణంగా ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని పోలీసులు ట్వీట్ చేశారు. వర్షం తగ్గాక కూడా అవసరం లేకుండా ఎవరూ రోడ్లపైకి రావొద్దని సూచించారు.

తెలంగాణకు భారీ వర్ష సూచన..

ఉత్తర కర్ణాటక పరిసరాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 13 నుంచి 17 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, ములుగు, నల్గొండ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మేడ్చల్ మల్కాజిగిరి వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ నగరంలోనూ మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నా రు. ముఖ్యంగా ఆగస్టు 15 వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,

# రైతు బీమా పథకంపై కీలక అప్డేట్..

## అన్నదాతల సెల్ఫ్ డిక్లరేషన్ తప్పనిసరి

తెలంగాణ: రైతుల కోసం ప్రభుత్వం రైతు బీమా పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద రైతు చనిపోతే వారి కుటుంబానికి రూ. 5 లక్షలు అందుతాయి. అయితే ఈ ఏడాది కొత్తగా రైతు బీమా పథకంలో చేరే రైతులు కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అందుకు సంబంధించిన కొత్త మార్గదర్శకాలను వ్యవసాయ శాక అధికారులు విడుదల చేశారు.

తెలంగాణ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ పథకాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అందులో రైతు బీమా పథకం కూడా ఒకటి. ఈ బీమా పథకంలో చేరిన రైతు ఏ కారణంతో చనిపోయినా సరే వారి కుటుంబానికి రూ.5 లక్షలు చెల్లిస్తుంది. ఏడేళ్లుగా ఈ పథకం అమలవుతోంది. ప్రతి ఏడాది రైతుల బీమాను రెన్యూవల్ చేస్తుండగా.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బీమా గడువు ఈ నెల 13వ తేదీతో ముగియనుంది. 2025-26 సంవత్సరానికి కొత్త పాలసీ ఈ నెల 14



నుంచి అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలో రైతు బీమా పథకంలో చేరేవారు తప్పనిసరిగా కొన్ని నిబంధనలు పాటించాలని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. పథకంలో కొత్తగా చేరే రైతులు తప్పనిసరిగా తమ సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం కాపీలతో పాటు, నామినీ ఆధార్ కార్డును కూడా దరఖాస్తుకు జతచేయాలి. ఈ పత్రాలను పూర్తి చేసి, సంతకం చేసి వ్యవసాయ విస్తరణాధి కారులకు అందజేయాలి. ఈ దరఖాస్తు పత్రాలు ఏఈవోల వద్ద అందుబాటులో ఉంటాయి. ఈ పథకంలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న రైతులు మాత్రమే చేరేందుకు అర్హులు. అంటే, 1966 ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14 మధ్య జన్మించిన వారు అర్హులు. 18 ఏళ్లు నిండి, పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న కొత్త రైతులను ఈ ఏడాది జాబితాలో చేరుస్తారు. అదే సమయంలో 59 ఏళ్లు నిండిన రైతులను జాబితా నుంచి తొలగిస్తారు.

ఈ ఏడాది జూన్ 5 వరకు పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులకు మాత్రమే ఈ పథకంలో చేరే అవకాశం కల్పించారు. జూన్ 6 తర్వాత జారీ అయిన పాస్ పుస్తకాలను ఈ ఏడాదికి పరిగణనలోకి తీసుకోరు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.16 లక్షల మంది రైతులు ఈ పథకంలో లబ్ధిదారులుగా ఉన్నారు. ఈ ఏడాది ఎంతమంది కొత్తగా చేరుతారు, ఎంతమంది తొలగిపోతారనేది ఈ నెల 14 నాటికి స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. అయితే, ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి రైతులకు కేవలం మూడు రోజులే అవకాశం ఉంది. వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

# ఆటోమేటెడ్ పార్కింగ్ కాంప్లెక్స్, దేశంలోనే తొలిసారిగా..!

హైదరాబాద్: ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు దేశంలోనే తొలి అత్యాధునిక ఆటోమేటెడ్ పార్కింగ్ ప్రాజెక్ట్ నాంపల్లిలో ప్రారంభం కానుంది. ఆధ్వర్యంలో రూ.102 కోట్లతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో 250 కార్లు, 200 ద్విచక్ర వాహనాలు పార్క్ చేసుకోవచ్చు. జర్మనీకి చెందిన 'పాలిస్' సాంకేతికతతో నిర్మించిన ఈ పార్కింగ్ వ్యవస్థ త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.



హైదరాబాద్ నగరంలోని ప్రధాన సమస్యలో ట్రాఫిక్ ఒకటి. చాలా ప్రాంతాల్లో సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవటంతో రోడ్లపైనే వాహనాలు ఆపుతున్నారు. దీంతో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ పెరిగిపోతుంది. ఇక నుంచి ఆ సమస్యలుండవు. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడనుంది. దేశంలోనే మొట్టమొదటి అత్యాధునిక, పూర్తిగా ఆటోమేటెడ్ పార్కింగ్ ప్రాజెక్ట్ ప్రారంభానికి సిద్ధమైంది. హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో నాంపల్లిలో ఈ ప్రాజెక్టను నిర్మించారు. మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఆదివారం ఈ భవనాన్ని సందర్శించి, పనుల పురోగతిని సమీక్షించారు.

'నోవమ్' సంస్థ ఈ ప్రాజెక్టును రూ.102 కోట్ల వ్యయంతో చేపట్టింది. హరికిషన్ రెడ్డి, భావనా రెడ్డి ఈ ప్రాజెక్ట్ డెవలపర్లుగా వ్యవహరించారు. 2 వేల గజాల స్థలాన్ని 50 ఏళ్లకు లీజుకి ఇచ్చింది. ఈ ప్రాజెక్టను జర్మనీకి చెందిన అత్యాధునిక 'పాలిస్' సాంకేతికతతో.. పూర్తి ఆటోమేటెడ్ పజిల్ పార్కింగ్ సిస్టమ్‌గా అభివృద్ధి చేశారు. ఈ మల్టీ-లెవెల్ కాంప్లెక్స్‌లో మొత్తం 15 అంతస్తులు ఉన్నాయి. ఇందులో 10 అంతస్తులు పార్కింగ్ కోసమే కేటాయించారు. 3 బేస్‌మెంట్లు, ఏడుపై అంతస్తుల్లో కలిపి మొత్తం 250 కార్లు, 200 ద్విచక్ర వాహనాలను పార్క్ చేసుకోవచ్చు.

మిగిలిన అంతస్తుల్లో వ్యాపార అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించారు. ఇందులో 2 మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లు, 11వ అంతస్తులో నగరం మొత్తం వీక్షించేందుకు గ్యాలరీ ఉన్నాయి. ఈ వెహికల్ పార్కింగ్ ప్రక్రియ పూర్తిగా మానవ ప్రమేయం లేకుండా ఆటోమేటిగ్‌గా జరుగుతుంది. వినియోగదారుడు క్యూఆర్ కోడ్‌తో కూడిన టికెట్‌ను స్వైప్ చేసి, వాహనాన్ని టర్న్‌టేబుల్ మీద ఉంచాలి. తర్వాత బయటకు రాగానే సిస్టమ్ తనంతట తానే వాహనాన్ని స్కానింగ్ చేసి, దాని రకాన్ని బట్టి కేటాయించిన అంతస్తులోకి పార్క్ చేస్తుంది.

ఫీజు చెల్లించిన తర్వాత, వినియోగదారుడు తమ కార్డును స్వైప్ చేస్తే, వాహనం ఆటోమేటిగ్‌గా పార్కింగ్ ప్లాట్‌ఫాం నుంచి బయటకు వస్తుంది. ఈ వ్యవస్థలో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు అనుకూలమైన ఫ్లాట్ టెర్మినల్స్ ఉన్నాయి. 360 డిగ్రీలు తిరిగే సామర్థ్యంతో ప్యాలిస్ టేబుల్స్ వాహనాన్ని సరైన పద్ధతిలో ఉంచుతాయి. ఈ ప్రాజెక్టుకు వివిధ ప్రభుత్వ శాఖల నుంచి తుది అనుమతులు రాగానే ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందుతుందని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు.

## రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లకు భారీ డిమాండ్..



తెలంగాణ: రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్వహించిన ఓపెన్ ప్లాట్ల వేలానికి విశేష స్పందన లభించింది. హైదరాబాద్ శివారు ప్రాంతమైన తొర్రూరులో నిర్వహించిన వేలంలో 100 ప్లాట్లను వేలం వేయగా.. చదరపు గజం రూ.65,700 వరకు పలికింది. ఈ వేలం ద్వారా కార్పొరేషన్‌కు రూ.105 కోట్ల ఆదాయం వచ్చింది. గతంలో బహదూర్‌పల్లిలో నిర్వహించిన వేలంలో కూడా మంచి స్పందన వచ్చింది.

రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్వహించిన ఓపెన్ ప్లాట్ల వేలానికి అనూహ్య స్పందన వస్తోంది. హైదరాబాద్‌లో సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునేవారు ప్లాట్ల కోసం పోటీ పడుతున్నారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని తొర్రూర్ ప్రాంతంలో ఆదివారం వేలం నిర్వహించగా.. పలువురు ప్లాట్ల కోసం పోటీ పడ్డారు. ఒక్కో ప్లాట్ 300 నుంచి 450 చదరపు గజాల విస్తీర్ణం చొప్పున మొత్తం 100 ఓపెన్ ప్లాట్లు వేలానికి వచ్చాయి. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ చదరపు గజానికి రూ.25,000 కనీస ధరను నిర్ణయించింది. ఈ వేలంలో ప్లాట్లకు అంచనా వేసిన దానికంటే ఎక్కువ ధరలు వచ్చాయి.

ముఖ్యంగా కార్నర్ ప్లాట్లకు అత్యధిక ధర పలికింది. తొర్రూరు ప్లాట్లలో అత్యధికంగా ఒక చదరపు గజం ధర రూ.65,700 పలికింది. మొత్తం 24 కార్నర్ ప్లాట్లలో ఒక్కో గజం రూ.67,500 వరకు పలికింది. 100 ప్లాట్ల సగటు ధర గజానికి రూ.33,000గా పలికినట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం ద్వారా రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు రూ.105 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఈ వేలం ప్రక్రియలో 240 మంది బిడ్డర్లు పాల్గొన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో నివాస స్థలాలకు పెరుగుతున్న డిమాండ్‌ను ఈ వేలం ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. కాగా, గతంలోనూ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఓపెన్ ప్లాట్లు వేలం వేయగా.. అనూహ్య ధర వచ్చింది. ఇటీవల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బహదూర్‌పల్లి ప్రాంతంలో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఓపెన్ ప్లాట్లకు వేలం నిర్వహించింది. ఈ వేలానికి మంచి స్పందన లభించింది. 68 ప్లాట్లలో, 50 ప్లాట్లను వేలంలో విక్రయించారు. కార్నర్ ప్లాట్లకు చదరపు గజానికి రూ.30 వేలు, ఇతర ప్లాట్లకు రూ.27 వేలు కనీస ధరగా నిర్ణయించారు. వేలంలో గరిష్ఠంగా చదరపు గజానికి రూ.46,500 ధర పలికింది. ఈ వేలం ద్వారా దాదాపు రూ.100 కోట్ల ఆదాయం వచ్చింది. నాగోల్ బండ్లగూడ, పోచారం ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లను విక్రయించారు. నాగోల్ సమీపంలోని బండ్లగూడలో 159 ఫ్లాట్లు, పోచారం సమీపంలోని 601 ఫ్లాట్లు వేలం ద్వారా విక్రయించారు. ఈ వేలం ద్వారా మొత్తం రూ.78 కోట్ల ఆదాయం వచ్చింది.

# వరుస సెలవులు..

తెలంగాణ: తెలంగాణలోని స్కూళ్లు, కాలేజీ విద్యార్థులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ ఎంప్లాయిస్‌కు తీపి కబురు. మరోసారి వరుసగా సెలవులు రానున్నాయి. గత వారం ఆగస్టు 8న వరలక్ష్మీ వ్రతం, ఆగస్టు 9న రాఖీ పౌర్ణమి, ఆగస్టు 10న ఆదివారం సందర్భంగా వరుసగా మూడ్రోజుల్ను సెలవులు వచ్చాయి. ఈ వారం కూడా వరుసగా మూడ్రోజుల సెలవులు రానున్నాయి. ఈ వీక్‌లో శుక్రవారం (ఆగస్టు15) స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా పబ్లిక్ హాలీడే ఉండనుంది. మరుసటి రోజు అంటే ఆగస్టు 16న శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని సెలవు ప్రకటించారు. అనంతరం ఆగస్టు 17న ఆదివారం కావటంతో వరుసగా మూడ్రోజులు సెలవులు వచ్చినట్లు అయింది.

అంటే మూడ్రోజుల పాటు రాష్ట్రంలో స్కూళ్లు, కాలేజీలు మూత పడనున్నాయి. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వరుసగా మూడ్రోజులు సెలవు వచ్చినట్లయింది. ఐటీ ఉద్యోగులకు లాంగ్ వీకెండ్ అనే చెప్పాలి. గత వారం మూడ్రోజులతో పాటు ఈ వారం కూడా వరుసగా మూడ్రోజులు సెలవులు వస్తుండటంతో అందుకు తగ్గట్లుగా ఐటీ ఉద్యోగులు టూర్లు ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో ప్రైవేటు వాహనాలతు అడ్వాన్స్ బుకింగ్ అయిపోతున్నాయి. ట్రైన్లు, బస్సుల్లోనూ అడ్వాన్స్ బుకింగ్ నడుస్తోంది.

ఆగస్టు 3, 10, 17, 24, 31 ఆదివారాలు కావటంతో ఆయా రోజుల్లో సెలవు యథావిధిగా ఉండనుంది. ఇక ఆగస్టు 9, 23 రెండో శనివారం కూడా ఉంటుంది. ఆగస్టు 27న వినాయక చతుర్థి కావటంతో ఆరోజు కూడా ప్రభుత్వం సెలవు మంజూరు చేసింది. దీంతో ఆగస్టు నెలలో విద్యార్థులకు పండగ అనే చెప్పాలి. స్కూళ్లు కాలేజీలు నడిచింది. 20 రోజుల కంటే తక్కువే. ఐటీ ఉద్యోగులకు కూడా లాంగ్ వీకెండ్‌లు వస్తుండటంతో ఎంజాయ్ చేస్తున్నారు. ఇక గతవారం వరుసగా మూడ్రోజులు సెలవులు రావటంతో చాలా మంది సొంతూళ్లకు తిరిగి వెళ్లారు. నేటి నుంచి యథావిధిగా స్కూళ్లు ప్రారంభం కానుండటంతో వారంతా నగరానికి తిరిగి పయనమయ్యారు.

# తెలంగాణ-ఏపీ మధ్య 6 లైన్ హైవే..

తెలంగాణ: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్లకు విస్తరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రూ.6,250 కోట్లతో 265 కిలోమీటర్ల మేర రహదారిని అభివృద్ధి చేయనున్నారు. దీనికి కేంద్రం ఆమోదం తెలిపింది. త్వరలో టెండర్లు పిలిచి సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో పనులు ప్రారంభించే అవకాశం ఉంది. అంతేకాకుండా, హైదరాబాద్-అమరావతి మధ్య కొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి కూడా ప్రభుత్వం ప్రతిపాదించింది.

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణం మరింత సులువు కానుంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) విస్తరణకు రంగం సిద్ధమైంది. ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉన్న రహదారిని ఆరు లేన్లకు విస్తరించేందుకు రెడీ అయ్యారు. హైవేపై రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టును వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు కోసం కేంద్రం ఆమోదం తెలపగా.. త్వరలోనే టెండర్లు పిలవనున్నారు.

తెలంగాణలోని దండు మల్కాపూర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని గొల్లపూడి వరకు 265 కిలోమీటర్ల పొడవున ఈ రహదారిని విస్తరిస్తారు. అందుకు రూ.6,250 కోట్లు ఖర్చు చేయనున్నారు. రోడ్డు విస్తరణతో పాటు సర్వీస్ రోడ్లను కూడా నిర్మిస్తారు. ఈ రహదారి విస్తరణకు సంబంధించిన డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్రానికి పంపింది. గతంలో 2010లో ఈ రహదారిని రెండు లేన్ల నుంచి నాలుగు లేన్లకు విస్తరించేటప్పుడు.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎనిమిది లేన్ల కోసం భూసేకరణ చేశారు. ఇప్పుడు ఆ భూమి అందుబాటులో ఉండటం వల్ల ప్రాజెక్టు ఖర్చు, సమయం గణనీయంగా ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు. గత 20 నెలలుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవలి ఢిల్లీ పర్యటనలోనూ మంత్రి వెంకట్‌రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన గడ్కరీ.. ఈ నెల 15న జరిగే ఫైనాన్స్ కమిటీ సమావేశంలో ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలుపుతామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఈ రహదారిని గొల్లపూడి వరకు పొడిగించాలని కేంద్రాన్ని కోరారు. కేంద్రం దీనికి కూడా ఆమోదం తెలిపింది. ఈ నెల చివరిలో లేదా వచ్చే నెలలో టెండర్లు పిలిచే అవకాశం ఉంది. పనులు సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో ప్రారంభం కావచ్చని అధికారులు భావిస్తున్నారు.

# సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్నికలు..

తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో సెప్టెంబర్ 30లోపు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో.. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించాలని డిమాండ్ పెరుగుతోంది. ఈ నిబంధన వల్ల చాలా మంది పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారు. గతంలో మున్సిపాలిటీ చట్టంలో ఈ నిబంధనను తొలగించినట్లే.. ఇప్పుడు పంచాయతీరాజ్ చట్టంలోనూ సవరణలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు దాదాపుగా మ్మొదలైంది. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో సర్కార్ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా.. పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోంది. అటువంటి తరుణంలో మరో కొత్త డిమాండ్ తెరపైకి వచ్చింది. తెలంగాణలో స్థానిక ఎన్నికల నిబంధనలపై సవరణలు అవసరం ఉందని పలువురు ఆశావాహులు డిమాండ్ చేస్తున్నారు. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని కోరుతున్నారు. ఈ నిబంధన వల్ల చాలా మంది అర్హత కోల్పోతున్నారని.. దీనిని రద్దు చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు, ఆశావహులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జనాభా నియంత్రణలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1995లో పంచాయతీరాజ్ చట్టంలో ఈ నిబంధనను చేర్చింది. సెక్షన్ 21(3) ప్రకారం ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు. ఈ నిబంధన వల్ల ఎంతో మంది ఆశావహులు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారు. గతంలో ఈ నిబంధనను ఉల్లంఘించి ఎన్నికల్లో గెలిచిన సందర్భాల్లో, ఓడిపోయిన అభ్యర్థులు కోర్టులకు వెళ్లడంతో, కోర్టుల తీర్పుల కారణంగా పదవులు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను తొలగించా లని డిమాండ్ చాలా కాలంగా ఉంది. మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇద్దరు పిల్లల నిబంధన లేనప్పుడు.. పంచాయతీ ఎన్నికలకు మాత్రమే ఈ నిబంధన ఎందుకు అనే ప్రశ్న సర్వత్రా వినిపిస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ చట్టంలో సవరణ చేసి ఈ నిబంధనను తొలగించింది. ప్రస్తుతం, కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఇదే తరహా ఒత్తిడి పెరుగుతోంది. ఇద్దరి పిల్లల నిబంధనను తొలగించడమే కాకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే కూడా ఈ చట్టంలో మార్పులు అవసరమని ప్రభుత్వం భావిస్తోంది.



పంచాయతీరాజ్ శాఖ గతంలోనే ఈ నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. అయితే అప్పుడు ఈ అంశంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిడి పెరగడంతో ప్రస్తుతం ప్రభుత్వం దీనిపై పునరాలోచనలో పడింది. పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ను తొలగించే ప్రతిపాదనను కేబినెట్ ముందు ఉంచడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సవరణ అమల్లోకి వస్తే, రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేసే అవకాశం లభిస్తుంది.

# ఆ 'గుండె' వందేళ్లు బతకాలి..



మహేష్ బాబు.. ఆ పేరులోనే ఏదో వైబ్రేషన్, తెలియని మ్యాజిక్ ఉంది. హాలీవుడ్ హీరోలను తలదన్నే హ్యాండ్సమ్ లుక్స్ తో, పర్ఫెక్ట్ ఫిజిక్ తో కనిపించే మహేష్.. ఏజ్ అనేది జస్ట్ నంబర్ మాత్రమే అని నిరూపిస్తున్నారు. ఏళ్లు గడిచే కొద్దీ మరింత అందంగా మారిపోతున్న మహేష్.. నేటితో మరో ఏడాది పూర్తి చేసుకొని 50వ వసంతంలోకి అడుగుపెట్టారు. బాక్సాఫీస్ దగ్గర సరిలేరు నీకెవ్వరు అనిపించుకున్న మహేష్.. కెరీర్ ప్రారంభం నుంచీ వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ వస్తున్నారు. అందంలోనే కాదు, నటనలోనూ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాలతో తన మంచి మనసుని చాటుకొని రియల్ హీరోగా కొనియాడబడు తున్నారు. ఈరోజు (ఆగస్టు 9) మహేష్ బాబు తన 50వ గోల్డెన్ ఇయర్ ను సెలబ్రేట్ చేసుకుంటున్నారు.

నటశేఖర కృష్ణ, ఇందిరా దేవి దంపతులకు 1975 ఆగస్టు 9వ తేదీన మద్రాస్‌లో జన్మించాడు ఘట్టమనేని మహేష్ బాబు. అతనికి రమేష్ బాబు అనే సోదరుడితో పాటుగా.. పద్మావతి, మంజుల, ప్రియదర్శిని అనే ముగ్గురు సోదరీమణులు కూడా ఉన్నారు. తండ్రి హీరో కావడంతో చిన్నతనం నుంచే షూటింగులకు వెళ్తూ, సినీ వాతావరణానికి అవలవాటు పడిపోయారు. 4 ఏళ్ల వయసులో తన అన్న రమేష్ బాబుతో కలిసి 'నీడ' (1979) అనే చిత్రంతో తొలిసారిగా వెండితెరపై కనిపించారు మహేష్. ఆ తర్వాత 'పోరాటం' (1983) సినిమాతో పూర్తి స్థాయి బాలనటుడిగా సినీరంగ ప్రవేశం చేశారు. ఫస్ట్ మూవీ అయినప్పటికీ ఎలాంటి బెరుకు లేకుండా కెమెరా ముందు నటించి శభాష్ అనిపించుకున్నాడు.

కృష్ణ హీరోగా నటించిన అనేక సినిమాలలో మహేష్ బాబు ఆర్టిస్టుగా నటించారు. 'శంఖారావం' 'బజారు రౌడీ', 'ముగ్గురు కొడుకులు', 'కొడుకు దిద్దిన కాపురం', 'అన్న తమ్ముడు', 'గూఢచారి 117', 'బాలచంద్రుడు' వంటి చిత్రాలలో బాల నటుడిగా అలరించారు. ఆ ఏజ్ లోనే డూప్ లేకుండా ఫైట్స్ చేసి అందరినీ అవాక్కయ్యేలా చేశారు. అయితే చదువుల మీద దృష్టి పెట్టాలనే ఉద్దేశంతో కృష్ణ తన కుమారుడిని కొనేళ్లపాటు నటనకు దూరంగా ఉన్నాడు. 24 ఏళ్ల వయసులో 'రాజకుమారుడు' (1999) చిత్రంతో హీరోగా తిరిగొచ్చారు.

'రాజకుమారుడు' చిత్రంతో హీరోగా పరిచయమైన మహేష్ బాబు.. డెబ్యూతోనే విమర్శకుల ప్రశంసలతో పాటుగా, బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ సాధించారు. యాక్టింగ్ లో, స్క్రీన్ ప్రెజెన్స్ లో తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. అమ్మాయిల కలల రాకుమారుడిగా మారిపోయారు. అంతేకాదు ఉత్తమ తొలి చిత్రం హీరోగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డును అందుకున్నారు. అప్పటినుంచి మహేష్ కు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. సినిమా సినిమాకి తన స్టార్ డామ్ ను, ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటూ వచ్చారు. అనతి కాలంలోనే టాలీవుడ్ టాప్ హీరోలలో ఒకరిగా నిలిచారు.

కృష్ణ అనే బ్రాండ్‌తో ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటికీ, తనకంటూ, తనకంటూ సపరేట్ బ్రాండ్ క్రియేట్ చేసుకోడానికి మహేష్ ఎక్కువ టైమ్ తీసుకోలేదు. తన సినిమాలతో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడమే కాదు, ఎవరికీ సాధ్యం కాని ఎన్నో అవార్డులు అందుకున్నారు. మొదట్లో 'ప్రిన్స్'గా, ఆ తర్వాత 'సూపర్ స్టార్'గా తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు మహేష్. పాన్ ఇండియా సినిమా చేయకుండానే నేషనల్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నారు.





## రామలక్ష్మితో ఐటెం సాంగ్..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'పై మరో ఆసక్తికర వార్త వెలువడుతోంది. ఈ చిత్రంలో అదిరిపోయే రేంజులో ఐటమ్ సాంగ్ ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. ఈ సాంగ్‌లో శ్రీలీల అందాలు ఆరబోయనుందని ఇప్పటివరకు టాక్ రాగా.. తాజాగా సమంత పేరు వినిపిస్తోంది. 'పుష్ప'లో ఆమె చేసిన ఊ అంటావా మావా.. ఊఊ అంటావా అనే సాంగ్‌కి మించి ఇందులో అదిరిపోయేలా ప్లాన్ చేస్తున్నాడట.

'ఉప్పెన'తో తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ అందుకున్న సుకుమార్ శిష్యుడు సానా బుచ్చిబాబు దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ , అందాల తార జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కుతోన్న చిత్రం ' పెద్ది '. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెకుక్కుతోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, గ్లింప్స్‌కి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇందులో రామ్‌చరణ్ లుక్... 'రంగస్థలం'లో చిట్టిబాబును గుర్తుకుతెచ్చేలా ఉండటంతో చరణ్ ఈసారి బ్లాక్‌బస్టర్ కొట్టనున్నాడంటూ మెగా ఫ్యాన్స్ అప్పుడే అంచనాలు పెంచేస్తున్నారు.

ఇక 'రంగస్థలం'లో జిగేల్ రాణి సాంగ్ ఎంత ఫేమస్ అయిందో అందరికీ తెలిసిందే. డీఎస్పీ ట్యూన్, పూజా హెగ్డే అందాలు, చరణ్ స్టెప్పులు ఆ సాంగ్‌ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. ఇప్పుడు 'పెద్ది'లో అంతకుమించి ఓ మాస్ ఐటెమ్ సాంగ్‌ని ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. ఇందులో చరణ్‌తో కలిసి శ్రీలీల ఆడిపాటనుందని కొద్దిరోజులుగా టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై యూనిట్ నుంచి ఎలాంటి రియాక్షన్ లేదు. తాజాగా వినిపిస్తోన్న సమాచారం ప్రకారం 'పెద్ది'లో సమంత తో ఐటెమ్ సాంగ్ ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. 'రంగస్థలం'లో రామలక్ష్మితో అటు అభినయం, ఇటు అందాలతో అలరించిన సమంత ఆ తర్వాత 'పుష్ప'లో ఊ అంటావా మావా.. ఐటెమ్ సాంగ్‌లో ఇరగదీసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'పెద్ది'లోనూ ఆమెతో స్పెషల్ సాంగ్ చేయిస్తే బాగుంటుందని బుచ్చిబాబు అనుకుంటున్నాడట.

'రంగస్థలం' రామ్‌చరణ్ సరసన రామలక్ష్మిగా నటించిన సమంత.. ఇప్పుడు 'పెద్ది'లో ఆయన పక్కన ఐటెమ్ గర్ల్‌గా స్టెప్పులు వేయనుందని తెలిసి మెగా ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే 'పుష్ప'కి మించి ఐటెమ్ సాంగ్ ఉండేలా బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నాడట. అయితే ఇందులో ఎంత నిజముందన్నది తెలియాల్సి ఉంది. ఇటీవల కాలంతో మేకర్స్ ప్రకటించకుండానే పెద్ద సినిమాలకు సంబంధించి అనేక రూమర్స్ క్రియేట్ అవుతున్నాయి. ముఖ్యంగా సోషల్‌మీడియాలో రోజుకొక రూమర్ హల్‌చల్ చేస్తోంది. దీంతో మేకర్స్‌కి తప్పనిసరిగా ఏదొక అప్‌డేట్ ఇవ్వాల్సిన పరిస్థితి క్రియేట్ అవుతోంది. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ ఏర్పాటు చేసిన ఆమె ఇటీవలే 'శుభం' అనే సినిమా నిర్మించింది. సీరియల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ హారర్ మూవీని థియేటర్లతోనే కాకుండా ఓటీటీలోనూ ప్రేక్షకులు బాగానే ఆదరించారు. ప్రస్తుతం ఆమె నిర్మాతగా 'మా ఇంటి బంగారం' అనే మరో చిత్రాన్ని నిర్మిస్తూనే అందులో నటిస్తోంది. హిందీలో 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది.

## బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్

శ్రీ మహావిష్ణువు నరసింహావతారం ఆధారంగా రూపొందిన యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే రూ.175 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. శనివారం ఒక్కరోజే రూ.25 కోట్లు కలెక్ట్ చేసి రికార్డు సృష్టించింది. యానిమేటెడ్ సినిమాల్లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. హిందీలో రూ.104 కోట్లు రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ సినిమాను హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మించగా, అల్లు అరవింద్ తెలుగులో విడుదల చేశారు. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తున్న సినిమా 'మహావతార్ నరసింహ'.

శ్రీ మహావిష్ణువు నరసింహావతారం ఆధారంగా ప్రహ్లాదుడి కథతో రూపొందించిన యానిమేషన్ మూవీ ఇది. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా, అశ్విన్ కుమార్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. జులై 25న పథియేటర్లలో రిలీజైన ఈ సినిమా.. హిస్టరీ తిరగరాస్తోంది. ఎవరూ ఊహించని రేంజ్ లో భారీ వసూళ్లను రాబడుతోంది. తాజాగా మరో మైలురాయి మార్క్ అందుకుంది.

'మహావతార్ నరసింహ' సినిమా ఇప్పటికే రూ.100 కోట్లు, రూ. 150 కోట్ల క్లబ్ లో చేరిన సంగతి తెలిసిందే. అయితే శనివారం (ఆగస్టు 9) ఒక్కరోజే ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర రూ.25 కోట్లు కలెక్టన్స్ రాబట్టినట్లుగా తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకూ రూ. 175 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకుపోతోందని మేకర్స్ ప్రకటించారు. కలెక్షన్ పోస్టర్ ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. "మహావతార్ నరసింహ దివ్య గాథ బాక్సాఫీస్ వద్ద చరిత్రను తిరగరాస్తోంది.

## ఎయిర్‌పోర్టులో చేదు అనుభవం



మెగా ఫ్యామిలీ నుంచి 'గంగోత్రి' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు అల్లు అర్జున్ . ఆ తర్వాత ఎన్నో చిత్రాలతో ఫ్యాన్స్‌ని మెప్పిస్తూ స్టైలిష్ స్టార్, ఐకాన్ స్టార్‌గా గుర్తింపు పొందాడు 'పుష్ప'తో పాన్‌ఇండియా స్టార్‌గా ఎదిగిన ఆయన.. 'పుష్ప 2'తో ప్రభంజనం సృష్టించాడు. బన్నీ అంటే ఇప్పుడు నేషనల్ కాదు ఇంటర్నేషనల్ స్టార్. మనదేశంలోనే కాదు విదేశాల్లోనూ ఆయన ఎక్కడికెళ్లినా జనాలు గుర్తుపట్టేస్తారు. అంత క్రేజ్ సంపాదించుకు న్న అల్లు అర్జున్‌కి ముంబయి ఎయిర్‌పోర్టు చేదు అనుభవం ఎదురైంది. ఈ మధ్యకాలంలో సెలబ్రెటీలు ఎక్కడ కనిపించి నా ఫ్యాన్స్ అత్యుత్సాహంగా ప్రవర్తిస్తున్నారు. ఫోటోలు, సెల్ఫీల కోసం వారిని ఇబ్బంది పెడుతున్నారు. చివరికి ఎయిర్‌పోర్టులోనూ వారికి ప్రైవసీ ఉండటం లేదు. దీంతో చాలామంది విమాన ప్రయాణలు చేసేటప్పుడు ఎవరూ తమని గుర్తుపట్టకుండా మాస్కులు వేసుకుని మొహాన్ని కవర్ చేసుకుంటున్నారు. ఈ కోవలోనే అల్లు అర్జున్ కూడా ముంబయి ఎయిర్‌పోర్టుకి వెళ్లినప్పుడు మాస్క్ ధరించారు. చెకింగ్ దగ్గర సెక్యూరిటీ సిబ్బంది ఆయన్ని గుర్తుపట్టకపోవడంతో మాస్క్ తీయాలని ఆదేశించారు. దీంతో బన్నీ భద్రతా సిబ్బంది తనకి ఏదో చెప్పబోగా సెక్యూరిటీ పర్సన్ వినిపించుకోలేదు. దీంతో బన్నీ కూలింగ్ గ్లాస్ తీసినా ఆయన గుర్తుపట్టకపోవడంతో మాస్క్ కూడా తీసి చూపించాడు. ఆ తర్వాతే ఆయన్ని లోనికి అనుమతించారు. ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఎయిర్‌పోర్టు మొహం కప్పుకుని వెళ్తుంటే సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవ డంలో తప్పులేదని, అయినా బన్నీకి ఎయిర్‌పోర్ట్ రూల్స్ తెలియవా అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది చేసిన దాంట్లో ఎలాంటి తప్పులేదని, ఆయన విధులు నిర్వర్తించాడని కొనియాడుతు న్నారు. మరికొందరేమో ఎయిర్‌పోర్టు రూల్స్ తెలుసు కాబట్టే అల్లు అర్జున్ తన మాస్క్ తీసి మొహం చూపించాడని అంటున్నారు. మొత్తానికి ఈ వీడియా సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు రకరకా కామెంట్లు చేస్తున్నారు.

## కూలీ ఫీవర్

సూపర్‌స్టార్ రజనీకాంత్ 50 ఏళ్ల సినీ ప్రస్థానం, 'కూలీ' మూవీ విడుదల సందర్భంగా అభిమానులు ఉత్సాహంగా వేడుకలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో యుఎన్ఓ ఆక్వా సంస్థ ఆగస్ట 14న ఉద్యోగులకు సెలవు ప్రకటించింది. అంతేకాదు ప్రతి ఉద్యోగికి ఉచిత సినిమా టికెట్లు అందజేయడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా స్వీట్స్ పంచనుంది. ఓల్డేజ్ హోమ్స్, అనాథాశ్రమాల్లోనూ స్వీట్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపింది. రజనీకాంత్ 50వ సిల్వర్ జూబ్లీ వేడుకలను గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. సూపర్‌స్టార్ రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ' కూలీ ' విడుదలకు సిద్ధమవుతోంది. సన్ పిక్చర్స్ బ్యానర్ భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున, అమీర్‌ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితర స్టార్ కీలక పాత్రల్లో నటించారు. పాన్ ఇండియా రేంజులో విడుదల కాబోతున్న ఈ చిత్రంపై సౌత్ నుంచి నార్త్ వరకు భారీ హైప్ క్రియేట్ అయింది. అదేరోజు 'వార్ 2' చిత్రం రిలీజ్ కానుండగా రెండింటిలో ఏది విన్నర్ అవుతుందన్నది ఆసక్తిగా మారింది.

రజినీకాంత్ సినిమా రిలీజ్ అయితే సెలబ్రేషన్స్ ఏం రేంజులో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పైగా ఈ ఏడాదితో రజినీ 50 ఏళ్ల సినీ కెరీర్ పూర్తి చేసుకోవడంతో అభిమానుల సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. మరో నాలుగు రోజుల్లో 'కూలీ' థియేటర్లలోకి రాబోతుండగా తమిళనాడు వ్యాప్తంగా తలైవా ఫ్యాన్స్ సెలబ్రేషన్స్ మొదలుపెట్టేశారు. ఈ సినిమా ప్రదర్శించే థియేటర్లను



సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. తొలిరోజే సినిమా చూడాలన్న కోరికగా అడ్వాన్స్ బుకింగ్స్‌తో దుమ్మురేపుతున్నారు. రజినీకాంత్ సినిమా రిలీజ్ సందర్భాన్ని ఫ్యాన్స్ అంతా ఓ పండగలా నిర్వహిస్తుంటే ఇందులో కొన్ని కంపెనీలు కూడా భాగస్వాములు అవుతున్నాయి. ఇప్పటికే కొన్ని కంపెనీలు ఆగస్టు 14న హాలిడేగా ప్రకటించాయి.

అయితే యూఎన్ఓ అక్వా అనే సంస్థ మరింత ముందడుగు వేసి ఉద్యోగులకు అదిరిపోయే బొనాంజా ప్రకటించారు. 'కూలీ' విడుదల సందర్భంగా ఆగస్టు 14న కంపెనీ ఉద్యోగులందరికీ సెలవు ప్రకటించడంతో పాటు ఫ్రీ టిక్కెట్లు ఆఫర్ చేస్తోంది. అంతేకాదు ఆ రోజు వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు పంచాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ సంస్థ అధికారిక లెటర్ విడుదల చేసింది. ఈ ఆఫర్ చెన్నైతో పాటు బెంగళూరు, తిరుచ్చి, తిరునెల్వేలి, చెంగల్పట్టు, మట్టుతావని, అలపాలయం తదితర బ్రాంచిల్లోని ఉద్యోగులకు కూడా వర్తిస్తుందని సదరు కంపెనీ స్పష్టం చేసింది. 'కూలీ' చిత్రం విడుదలతో పాటు సూపర్‌స్టార్ రజినీకాంత్ 50 ఏళ్ల సినీ కెరీర్ పూర్తయిన సందర్భంగా తమ ఉద్యోగులకు ఈ ఆఫర్ ప్రకటించినట్లు యూఎన్ఓ ఆక్వా సంస్థ ప్రకటించింది.

'కూలీ'కి లోకేష్ కనగరాజ్ డైరెక్టర్ కావడంతో భారీ హైప్ క్రియేట్ అయింది. గతంలో ఆయన దర్శకత్వం వహించిన ఖైదీ, మాస్టర్, విక్రమ్, లియో చిత్రాలు ఒకదానికొకటి మించి హిట్ కావడంతో తాజా చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పైగా ఇందులో టాలీవుడ్ నుంచి అక్కినేని నాగార్జున, కన్నడ నుంచి ఉపేంద్ర,

## బాలకృష్ణతో శ్రీను వైట్ల





యాక్షన్, కామెడీ చిత్రాలకు ప్రత్యేక శైలిని అందించిన దర్శకుడు శ్రీను వైట్ల, టాలీవుడ్ టాప్ హీరోలతో అనేక హిట్ సినిమాలు అందించారు. అయితే బాలకృష్ణతో ఇప్పటివరకు సినిమా చేయకపోవడానికి గల కారణం గురించి ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. బాలకృష్ణపై తనకు అభిమానముందని, ఒకసారి ఆయనతో సినిమా చేయాల్సి ఉన్నా ఆ ప్రాజెక్ట్ సాకారం కాలేదని తెలిపారు. భవిష్యత్తులో తప్పకుండా బాలకృష్ణతో సినిమా చేస్తానని స్పష్టం చేశారు. బాలకృష్ణ నటించిన 'ప్రాణానికి ప్రాణం' సినిమాతోనే అప్రెంటీస్‌గా తన సినీ ప్రయాణం ప్రారంభమైన విషయాన్ని స్మరించుకున్నారు.

ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ డైరెక్టర్‌గా ఓ వెలుగు వెలిగాడు శ్రీను వైట్ల . 1972లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం సమీపంలోని కందులపాలెం అనే కుగ్రామంలో జన్మించిన శ్రీను వైట్ల 'నీకోసం' చిత్రంతో డైరెక్టర్‌గా మారారు. రవితేజ, మహేశ్వరి జంటగా తెరకెక్కిన ఈ చిత్రం ఓ మోస్తరు హిట్ అందించినా శ్రీను వైట్లకి మాత్రం మంచి పేరు తీసుకొచ్చింది. ఆ తర్వాత 'ఆనందం'తో ఆయనకు మంచి బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత సొంతం, వెంకీ, అందరివాడు, ఢీ, దుబాయ్ శ్రీను, రెడీ, కింగ్, దూకుడు, బాద్‌షా, ఆగడు, బ్రూస్‌లీ, మిస్టర్, అమర్ అక్బర్ ఆంటోనీ, విశ్వం.. వంటి చిత్రాలు తెరకెక్కించాడు. ఆయన దర్శకత్వం వహించిన చిత్రాల్లో వెంకీ, దుబాయ్ శ్రీను, ఆగడు,

ఢీ, రెడీ చిత్రాలు బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్నాయి. అయితే వరుస పరాజయాలతో ఆయన్ని పట్టించుకునేవారే లేకుండా పోయారు.

తన పాతికేళ్ల కెరీర్లో చిరంజీవి, నాగార్జున వంటి సీనియర్ హీరోలతో సినిమాలు సినిమాలు చేసిన శ్రీను వైట్ల నట సింహం నందమూరి బాలకృష్ణతో ఒక్క సినిమా కూడా చేయలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ఇదే ప్రశ్న ఎదురుకాగా ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. ' బాలకృష్ణ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన నటించిన 'ప్రాణానికి ప్రాణం' చిత్రంతోనే నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఇండస్ట్రీలో అడుగుపెట్టాను.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,